E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక





తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 135 (కాంప్లిమెంటరీ కాపీ) 20-3 - 2024 పేజీలు : 12

Digital Edition



## తెలంగాణ హైకోర్టుకు ఇద్దరు కొత్త న్యాయమూర్తులు

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ మౌసమీ భట్టాచార్య నియమితులయ్యారు. ప్రస్తుతం మధ్యప్రదేశ్, కలకత్తా హైకోర్టుల్లో సేవలందిస్తున్న వీరిని తెలంగాణకు బదిలీచేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఫిబ్రవరి 13న చేసిన సిఫార్సులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. దీంతో కేంద్ర న్యాయశాఖ సోమవారం సంబంధిత ఉత్తర్వులను జారీచేసింది. వివరాలు 2లో




## 107 మందిపై అనర్హత వేటు

ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చులు సమర్పించని వారు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులైన జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రకటించింది. రాష్ట్రంలో 107 మంది ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని ఈసీ వెల్లడించింది. అనర్హుల్లో అత్యధికంగా నిజామాబాద్ లోక్ సభ పరిధి వారు ఉండటం గమనార్హం. వివరాలు 2లో




## జంప్ జిలానీలు ఇంకెందరో?

# మండు వేసవిలో పొలిటికల్ హీట్

రసవత్తరంగా మారిన తెలంగాణ రాజకీయం

వరుసబెట్టి కాంగ్రెస్‌లోకి లీడర్ల వలసలు

ఫలిస్తున్న రేవంత్ రాజకీయ ప్రయోగం

బీఆర్ ఎస్ నేతలంతా బీజేపీలోకి రావాలన్న కిషన్‌రెడ్డి

లోక్‌సభ వేళ పలువురు కీలక నేతల జంపింగ్‌లు

ఇవన్నీ కామనే అంటున్న బీఆర్ఎస్ నేత కేటీఆర్

ఉండేవారు ఉంటారు..

పోయేవారు పోతారని వెల్లడి

హత్యలుండవు..

ఆత్మహత్యలేనన్న గులాబీ యువ దళపతి

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలు.. గోడ దూకడానికి సిద్ధమవుతున్న నేతల తీరు బీఆర్ఎస్ పార్టీకి తలనొప్పిగా మారింది. అధికారం దక్కించుకుని దూకుడుమీదున్న కాంగ్రెస్ పార్టీ.. తెరవెనుక ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలే లక్ష్యంగా పావులు కదుపుతున్నట్టు సమాచారం. వివరాలు 2లో



## మే 8 నుంచి టీఎస్ ఎప్‌సెట్? మారనున్న షెడ్యూల్

లోక్‌సభ ఎన్నికలతో మారనున్న షెడ్యూల్

గత షెడ్యూల్‌కు ఒక రోజు ముందుకు జరిపే అవకాశం

మొత్తం దరఖాస్తుల సంఖ్య 1,49,183

ఇంజినీరింగ్ విద్యార్థుల నుంచి 1,03,586

అగ్రికల్చర్, ఫార్మసీ స్టూడెంట్స్ నుంచి 45,466

ఈ రెండింటికి 131 మంది విద్యార్థుల దరఖాస్తు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎప్‌సెట్ (ఎంసెట్) పరీక్షలను ఒక రోజు ముందుకు జరిపే అవకాశాలున్నాయి.



## అమ్మను కలుస్తా అనుమతించండి

### కుటుంబ సభ్యులను కలిసేందుకు

### కవిత పిటిషన్: ఢిల్లీ కోర్టు అనుమతి


ఢిల్లీ: అరెస్టై ఏడురోజుల ఈడీ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన కొడుకు, తల్లిని కలిసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆమె కోర్టులో పిటిషన్ వేసింది. వివరాలు 2లో

## 2026లో తొలి బుల్లెట్ రైలు పరుగులు..

## రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్

న్యూఢిల్లీ : 2026 నాటికి బుల్లెట్ రైలు పట్టాలపై పరుగులు పెడుతుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. 'రైజింగ్ భారత్ సమ్మిట్'లో పాల్గొన్న అశ్వినీ వైష్ణవ్.. పలు కేంద్ర ప్రాజెక్టుల పురోగతిపై మాట్లాడారు. అహ్మదాబాద్ -ముంబై మధ్య నిర్మిస్తున్న తొలి బుల్లెట్ రైలు సర్వీసును 2026 నాటికి ప్రారంభిస్తామని తెలిపారు 2లో





### కామ్రేడ్స్ మధ్య రెడ్ లైట్! వివరాలు 2లో

## కూటమిలోనే కుంపట్లు

# జంప్ జిలానీలు ఇంకెందరో? మండు వేసవిలో పొలిటికల్ హీట్

రసవత్తరంగా మారిన తెలంగాణ రాజకీయం
వరుసబెట్టి కాంగ్రెస్‌లోకి లీడర్ల వలసలు
ఫలిస్తున్న రేవంత్ రాజకీయ ప్రయోగం
బీఆర్ ఎస్ నేతలంతా బీజేపీలోకి రావాలన్న కిషన్‌రెడ్డి
లోక్‌సభ వేళ పలువురు కీలక నేతల జంపింగ్‌లు
ఇవన్నీ కామనే అంటున్న బీఆర్ఎస్ నేత కేటీఆర్
ఉండేవారు ఉంటారు.. పోయేవారు పోతారని వెల్లడి
హత్యలుండవు.. ఆత్మహత్యలేనన్న గులాబీ యువ దళపతి

హైదరాబాద్, :

తెలంగాణ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలు.. గోడ దూకడానికి సిద్ధమవుతున్న నేతల తీరు బీఆర్ఎస్ పార్టీకి తలనొప్పిగా మారింది. అధికారం దక్కించుకుని దూకుడుమీదున్న కాంగ్రెస్ పార్టీ.. తెరవెనుక ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలే లక్ష్యంగా పావులు కదుపుతున్నట్టు సమాచారం. ఇప్పటికే పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్‌లో చేరారు. ఇలాంటి సమయంలో తమ పార్టీలోకి 20 నుంచి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వస్తారంటూ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బాంబ్ పేల్చారు. ఇక.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం దూకుడు పెంచింది. బీఆర్ఎస్ నేతలంతా బీజేపీలో చేరాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. వీలైనన్ని ఎక్కువ ఎంపీ సీట్లలో గెలవాలనుకుంటున్న కమలం పార్టీ.. బీఆర్ఎస్ నేతలనే టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది.

## హత్యలు ఉండవు.. ఆత్మహత్యలే..

తాజా పరిణామాలను పరిశీలిస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్‌కు గడ్డు కాలం నడుస్తున్నట్టు పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ పార్టీకి చెందిన నేతలు కొందరు బాహాటంగానే చెప్పేస్తున్నారు. గ్రామస్థాయి నేతల నుంచి ఎమ్మెల్యేల వరకు.. బీఆర్ఎస్ నేతలంతా బీజేపీలో చేరాలని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బహిరంగంగానే పిలుపునిచ్చారు. ప్రెస్ మీట్ పెట్టి మరీ బీఆర్ఎస్ నేతలకు ఆహ్వానం పలికారు. ఈ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎవరైనా పార్టీ మారాలనుకుంటే వాళ్లిష్టం. కానీ, రాజకీయాల్లో హత్యలు ఉండవు.. కేవతం ఆత్మహత్యలే ఉంటాయని స్పష్టం చేశారు. ఒకరిద్దరు వెళ్లిపోయినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టం లేదన్నారు కేటీఆర్. ప్రభుత్వాలు మారగానే.. రాజకీయాలు మారడం సహజం అంటూ ప్రస్తుత పరిస్థితులను స్పష్టం చేశారు.

## లోక్‌సభ ఎన్నికల ముందు మరింత హీట్..

ప్రతిపక్షంలో కూర్చోడానికి ఇబ్బంది పడే ఎమ్మెల్యేలు అధికారపక్షం వైపు రావడం కూడా చాలా కామన్. అయితే.. లోక్‌సభ ఎన్నికల ముందు ఈ జంపింగ్ ఎపిసోడ్.. రాజకీయాలను హీటెక్కిస్తోంది. నేను గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అయిపోతుందని ఇటీవలే సీఎం, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించగా.. అంతలోనే బీఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి బాటలోనే మరికొంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పార్టీ మారబోతున్నారని, దీంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారబోతున్నదనే ప్రచారం జరుగుతోంది. కాగా, వంద రోజులు పూర్తిగా పాలనకే టైమ్ కేటాయించామని కానీ తమ ప్రభుత్వాన్ని పడగొడతామంటూ ప్రతిరోజు బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలని తిప్పి కొట్టడంలో ఇక నా రాజకీయం ఏంటో చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఈ రాజకీయ వేడిలో ఇంకా అనేకమంది పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# మే 8 నుంచి టీఎస్ ఎప్‌సెట్? మారనున్న షెడ్యూల్

లోక్‌సభ ఎన్నికలతో మారనున్న షెడ్యూల్
గత షెడ్యూల్‌కు ఒక రోజు ముందుకు జరిపే అవకాశం
మొత్తం దరఖాస్తుల సంఖ్య 1,49,183
ఇంజినీరింగ్ విద్యార్థుల నుంచి 1,03,586
అగ్రికల్చర్, ఫార్మసీ స్టూడెంట్స్ నుంచి 45,466
ఈ రెండింటికి 131 మంది విద్యార్థుల దరఖాస్తు

హైదరాబాద్, ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎప్‌సెట్ (ఎంసెట్) పరీక్షలను ఒక రోజు ముందుకు జరిపే అవకాశాలున్నాయి. ఈ పరీక్షలను మే 8 నుంచి నిర్వహించాలని జేఎన్టీయూ భావిస్తున్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలుస్తోంది. మే 9 నుంచి 12 వరకు టీఎస్ ఎప్‌సెట్ పరీక్షలు నిర్వహించాలని గతంలో షెడ్యూల్ వెలువరించారు. అయితే.. మే 13న లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. దీంతో పరీక్షలపై దాని ప్రభావం పడుతోంది. కాగా, మే 8న టీఎస్‌పీఎస్సీ ఓ పరీక్షను నిర్వహించనుంది. ఈ ఎగ్జామ్‌పై టీఎస్‌పీఎస్సీని సంప్రదించగా, ఇది ఆఫ్‌లైన్ ఎగ్జామ్ అని వివరించారు. దీంతో ఎప్‌సెట్‌కు ఈ అడ్డంకి తొలగిపోనుంది.

మే 8న స్టాఫ్ సెలెక్షన్ కమిటీ పరీక్ష జరగనుంది. దీనికి పరిమిత సంఖ్యలోనే అభ్యర్థులు హాజరుకానున్నారు. దీంతో ఎప్‌సెట్‌ని ఒక రోజు ముందుకు జరపాలని అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. త్వరలోనే ఈ పరీక్ష తేదీలపై తుది ప్రకటన చేస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఇదిలా ఉంటే సోమవారం వరకు ఎప్‌సెట్‌కు మొత్తం 1,49,183 దరఖాస్తులు అందగా, అందులో ఇంజినీరింగ్ దరఖాస్తులు 1,03,586, అగ్రికల్చర్, ఫార్మసీకి 45,466 వచ్చాయి. రెండింటికి దరఖాస్తు చేసిన వారు 131 మంది విద్యార్థులున్నారు. మరోవైపు టీఎస్ ఐసెట్ పరీక్ష జూన్ 4, 5వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేశారు. జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో ఐసెట్ పరీక్ష కూడా వాయిదా పడే అవకాశం ఉంది. ఈ పరీక్షను జూన్ 3న నిర్వహించాలా? ఆతర్వాత నిర్వహించాలా? అనేదానిపై ఈరోజు అధికారులు సమావేశమై చర్చించి ఆ తర్వాత ప్రకటించనున్నారు.

# కామ్రేడ్స్ మధ్య రెడ్ లైట్! కూటమిలోనే కుంపట్లు

సీపీఐ సీపీఎం మధ్య దూరం దూరం
భువనగిరి లోక్‌సభకు పోటీపడుతున్న వామపక్షాలు
21, 22న సీపీఐ కార్యవర్గ సమావేశం
కరీంనగర్, భువనగిరి సీటు కోసం పట్టు
కాంగ్రెస్ పార్టీతో కొనసాగుతున్న మంతనాలు
అసెంబ్లీ మాదిరిగానే స్ట్రాటజీ అమలు
ఒంటరి పోరుకే రెడీ అంటున్న సీపీఎం



హైదరాబాద్,

లోక్‌సభ గోదాలోకి దూకేందుకు కామ్రేడ్స్ సిద్ధమవుతున్నారు. వామపక్షాల ఐక్యత పక్కకుపెట్టి ఎవరికి వారే ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు రాజకీయ ఎత్తుగడలను రచిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలుగా ఉన్న సీపీఐ, సీపీఎం రాష్ట్రంలో మాత్రం సొంత పార్టీ ఏజెండాలతోనే ప్రజల్లోకి వెళ్లేందుకు సన్నహాలు చేస్తున్నాయి. అయితే.. ఈ రెండు పార్టీల మధ్య నిర్ణయాత్మక శక్తిగా ఉన్న కాంగ్రెస్ ఇప్పటి వరకు వామపక్షాల పొత్తులపై ప్రస్తావించడం లేదు. దీంతో వామపక్షాలు మాత్రం ఇంకా ఆశలతోనే ఉన్నాయి. సీపీఐ ఇప్పటికే భువనగిరి, కరీంనగర్, వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి పోటీచేయనున్నట్లు ప్రకటించింది. అయితే.. కాంగ్రెస్‌తో అవగాహన కుదిరితే భువనగిరి స్థానానికి పరిమితం అయ్యే ఆలోచనలో కూడా ఉంది. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్‌తో మంతనాలు జరుపుతున్నారు.

### భువనగిరి, కరీంనగర్ కోసం సీపీఐ పట్టు

గతంలో ఖమ్మం నుంచి పోటీచేసి ఓటమి చవిచూసిన నారాయణ అవకాశం కల్పిస్తే తిరిగి పోటీచేసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. ప్రధానంగా కమ్యూనిస్టుల ప్రాభల్యం ఉన్న కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీకి ఆయన ఈసారి సిద్ధమవుతున్నారు. సింగరేణి బొగ్గు బావి కార్మిక సంఘాల్లో ప్రాబల్యం ఉన్న సీపీఐ కరీంనగర్ స్థానాన్ని కూడా కోరుకుంటుంది. భువనగిరి లేదా కరీంనగర్‌పై కాంగ్రెస్‌తో పట్టుపట్టే అవకాశాలు అధికంగా ఉన్నట్టు సమాచారం అందుతోంది.

### కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

%ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ, ప్రతివ్యూహాలపై సీపీఐ రాష్ట్ర కార్యవర్గంలో నిర్ణయాలు తీసుకుకొనున్నారు. ఈనెల 21, 22న జరగనున్న సీపీఐ కార్యవర్గ సమావేశానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా రానున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేయనున్న లోక్‌సభ స్థానాలపై చర్చజగనున్నట్లు కామ్రేడ్స్ అంటున్నారు. కాంగ్రెస్ పొత్తుకు సై అనకపోతే ముందుగా ప్రకటించిన నాలుగు లోక్‌సభ స్థానాల్లో పోటీకి సీపీఐ సిద్ధం అవుతోంది. అయితే.. ఇప్పటికే కాంగ్రెస్ పొత్తుతో ఒక శాసన సభస్థానాన్ని గెలుచుకున్న సీపీఐ.. లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే వ్యూహం అనుసరించేందుకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

### ఒంటరిపోరుకే సిద్ధమవుతున్న సీపీఎం

శాసనసభ ఎన్నికల్లో ఒంటరిగా 19 నియోజకవర్గాల్లో పోటీచేసిన సీపీఎం.. తిరిగి అదే పంథా అవలంభించేందుకు సిద్ధమవుతోంది. సీపీఐ భువనగిరి స్థానం నుంచి పోటీకి సిద్ధమవుతున్నా.. సీపీఎం కూడా అదే లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అవసరమైన రాజకీయ ప్రక్రియ ప్రారంభించింది. జాతీయ స్థాయిలో ఎన్‌డీఏకి వ్యతిరేకంగా ఆవిర్భవించిన ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షం అయినప్పటికీ.. రాష్ట్రంలో కలిసివచ్చే వామపక్షాలతో కలిసి భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీకి సిద్ధమవుతోంది. అయితే.. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపేందుకు యత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌తో అవగాహన కుదిరినా.. కుదరకపోయినా భువనగిరి నుంచి పోటీ చేయడం ఖాయమని ఆపార్టీకి చెందిన పోలిట్ బ్యూరో సభ్యుడు స్పష్టం చేశారు.

# 2026లో తొలి బుల్లెట్ రైలు పరుగులు.. రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్

న్యూఢిల్లీ : 2026 నాటికి బుల్లెట్ రైలు పట్టాలపై పరుగులు పెడుతుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. 'రైజింగ్ భారత్ సమ్మిట్'లో పాల్గొన్న అశ్వినీ వైష్ణవ్.. పలు కేంద్ర ప్రాజెక్టుల పురోగతిపై మాట్లాడారు. అహ్మదాబాద్-ముంబై మధ్య నిర్మిస్తున్న తొలి బుల్లెట్ రైలు సర్వీసును 2026 నాటికి ప్రారంభిస్తామని తెలిపారు.

'బుల్లెట్ రైలు కోసం 500 కి.మీల ప్రాజెక్టును నిర్మించేందుకు పలు దేశాలకు దాదాపు 20సంవత్సరాలు పట్టింది. భారత్ మాత్రం 8-10 సంవత్సరాల్లోనే పూర్తిచేయనుంది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో బుల్లెట్ రైలు ప్రాజెక్టును పూర్తిచేస్తాం. 2026 నాటికి బుల్లెట్ రైలు పట్టాలెక్కనుంది. ముందుగా గుజరాత్‌లోని సూరత్ నుంచి బిలిమోరా వరకు నడపనున్నాం. 2028 నాటికి ముంబై-అహ్మదాబాద్ పూర్తి మార్గం అందుబాటులోకి రానుంది' అని చెప్పారు.

ఇదిలా ఉంటే దేశంలోనే తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మిస్తున్న అహ్మదాబాద్-ముంబై మధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. ఇది అందుబాటులోకి వస్తే.. 2.58 గంటల్లోనే అహ్మదాబాద్ నుంచి ముంబై చేరుకోవచ్చు. 2028 నాటికి అహ్మదాబాద్-ముంబై పూర్తి మార్గం అందుబాటులోకి రానుంది. జపాన్ షింకన్‌సెన్ టెక్నాలజీని ఉపయోగించి హై-స్పీడ్ రైలు మార్గాన్ని కేంద్రం నిర్మిస్తోంది. రూ.1.10 లక్షల కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టారు.

# కుటుంబ సభ్యులను కలిసేందుకు కవిత పిటిషన్: ఢిల్లీ కోర్టు అనుమతి

ఢిల్లీ: అరెస్టై ఏడురోజుల ఈడీ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన కొడుకు, తల్లిని కలిసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆమె కోర్టులో పిటిషన్ వేసింది. అయితే.. ఈ మేరకు కవితకు అనుమతినిచ్చింది సెషన్స్ కోర్టు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు కుటుంబ సభ్యులను కలిసేందుకు అనుమతినిచ్చింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను 8 మంది కలవడానికి కోర్టు అనుమతి ఇచ్చింది.వారిలో తల్లి శోభా, పిల్లలు, కుటుంబ సభ్యులకు కోర్టు అనుమతి లభించింది. ఇక.. శనివారం మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ రావులు కవితను ఈడీ కార్యాలయంలో కలిసిన విషయం తెలిసిందే. వారు సుమారు గంటసేపు భేటీ అయి పలు అంశాలపై చర్చించుకున్నారు.

# పార్టీ మారడం లేదు.. ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు: ఎర్రబెల్లి

బీజేపీలో చేరుతున్నానని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఎర్రబెల్లి
ట్యాపింగ్ వ్యవహారంలో తన పేరు చెప్పాలని ప్రణీత్ రావుపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శ
మోసాలు, మాయ మాటలు రేవంత్ కు అలవాటేనని వ్యాఖ్య

%బీఆర్ఎస్ కీలక నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే దానం నాగేందర్, రంజిత్ లు కాంగ్రెస్ లో చేరారు. తాజాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేరు బయటకు వస్తోంది. ఎర్రబెల్లి బీజేపీలో చేరబోతున్నారనే చర్చ జరుగుతోంది. ఈ వార్తలపై ఎర్రబెల్లి స్పందించారు. తాను బీజేపీలో చేరబోతున్నాననే వార్తల్లో నిజం లేదని ఆయన అన్నారు. కావాలనే కొందరు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

తమ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కోసం ఒక సైనికుడిలా పని చేస్తానని ఎర్రబెల్లి చెప్పారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్, పాలకుర్తి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ను బలహీనపరిచేందుకే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ల్యాండ్ దందాలు, బిజినెస్, తప్పుడు పనులు చేసే నాయకులే పార్టీలు మారుతారని చెప్పారు.

ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ పై ఎర్రబెల్లి స్పందిస్తూ... ఆయన ఎవరో కూడా తనకు తెలియదని అన్నారు. ట్యాపింగ్ వ్యవహారంలో తన పేరు చెప్పాలని ప్రణీత్ రావుపై అధికారులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలన ఫ్లాప్ అయిందని అన్నారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని



చెప్పారు. మోసాలు చేయడం, మాయ మాటలు చెప్పడం రేవంత్ కు అలవాటేనని అన్నారు.

# తెలంగాణలో 107 మందిపై అనర్హత వేటు ..

ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చులు సమర్పించని వారు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులైన జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రకటించింది. రాష్ట్రంలో 107 మంది ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని ఈసీ వెల్లడించింది. అనర్హుల్లో అత్యధికంగా నిజామాబాద్ లోక్ సభ పరిధి వారు ఉండటం గమనార్హం.

%ఈ నియోజకవర్గం నుంచి గతంలో పసుపు బోర్డు కోసం 72 మంది పార్లమెంట్, 35 మంది అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. ప్రస్తుతం వీరంతా అనర్హులని ఎన్నికల సంఘం ప్రకటించింది.%అలాగే మెదక్ లోక్ సభ పరిధిలో హన్మంతరెడ్డి, మహబూబాబాద్ నుంచి కొల్లూరి వెంకటేశ్వర్రావు, నల్లగొండ నుంచి పోటీ చేసిన కే వెంకటేశ్ లు అనర్హుల జాబితాలో ఉన్నారు. అసెంబ్లీలో పోటీ చేసిన వారు వచ్చే ఆగస్టు వరకు, లోక్ సభకు పోటీ చేసినవారు వచ్చే జూన్ వరకు పోటీ చేయడానికి అనర్హులుగా ఈసీ ప్రకటించింది.

# తెలంగాణ హైకోర్టుకు కొత్త న్యాయమూర్తులు




హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ మౌసమీ భట్టాచార్య నియమితులయ్యారు. ప్రస్తుతం మధ్యప్రదేశ్, కలకత్తా హైకోర్టుల్లో సేవలందిస్తున్న వీరిని తెలంగాణకు బదిలీచేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఫిబ్రవరి 13న చేసిన సిఫార్సులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. దీంతో కేంద్ర న్యాయశాఖ సోమవారం సంబంధిత ఉత్తర్వులను జారీచేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 222(1) కింద ఉన్న అధికారాలను అనుసరించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్‌తో సంప్రదించిన అనంతరం ఈ ఇద్దరు న్యాయమూర్తులను తెలంగాణ హైకోర్టుకు బదిలీచేసినట్టు న్యాయశాఖ పేర్కొంది.

తన కుమారుడు మధ్యప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న నేపథ్యంలో తనను మరేదైనా హైకోర్టుకు బదిలీచేయాలని జస్టిస్ సుజయ్‌పాల్, వ్యక్తిగత కారణాల రీత్యా తనను కలకత్తా హైకోర్టు నుంచి బదిలీ చేయాలని జస్టిస్ మౌసమీ భట్టాచార్య చేసుకున్న విజ్ఞప్తి మేరకు సుప్రీంకోర్టు కొలీజియం వారిద్దర్నీ తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది.

# సీఏఏని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ... కేంద్రానికి నోటీసులు

సీఏఏను అమల్లోకి తెచ్చిన కేంద్రం
కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత
సీఏఏపై స్టే ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో 230 పిటిషన్లు దాఖలు
స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సీజేఐ బెంచ్

%కేంద్రం ఇటీవల సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) అమల్లోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. అయితే సీఏఏను వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. సీఏఏ అమలుపై స్టే ఇవ్వాలంటూ 230 పిటిషన్లు దాఖలు కాగా, సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది.

ఈ పిటిషన్లను సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జేబీ పార్ధీవాలాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. సీఏఏ అమలుపై స్టే ఇచ్చేందుకు సీజేఐ బెంచ్ నిరాకరించింది. ఈ క్రమంలో, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

సీఏఏ వద్దంటూ దాఖలైన పిటిషన్లపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అందుకు మూడు వారాల గడువు విధించింది. అనంతరం, తదుపరి విచారణను ఏప్రిల్ 9కి వాయిదా వేసింది. కేంద్రం ఏప్రిల్ 8వ తేదీ నాటికి వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది.



## నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా సురుపంగ గణేష్ నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చ్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా సురుపంగ గణేష్ ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టోఫర్ ఆదేశాల మెరకు మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రం లో నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా సురుపంగ గణేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులకు నియోజకవర్గ అధ్యక్షుల కు కృతజ్ఞతలు తెలిపారు ఉద్యమకారుల బలోపేతానికి కృషి చేస్తానని గణేష్ అన్నారు ఈ సమావేశంలో కదిరేణి స్వామి మల్లం వెంకన్న మంటి రమేష్ శంకర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం




ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ఆర్యవైశ్య భవన్ ల ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ, మండల ఎన్ ఎస్ యు ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది

ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం మన ఎన్ ఎస్ యు ఐ నాయకులు కృషి చేయాలని కోరారు మరియు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థుల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతుందని యువత రాజకీయాల్లోకి రావాలని రాజకీయాల్లోకి రావాలనుకునె యువతకు ఐ మిస్ యు ఐ తొలి పెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్, పెనుకొండ ప్రణయ్, ఈగ ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పిరంగి రాజు, బొంకురి పవన్, యమ అనిల్ కుమార్ జిల్లా సెక్రటరీ మదాసి శ్రవణ్ రాజ్ మరియు పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కోదాది ప్రశాంత్ రాజ్, మంథని నియోజకవర్గ అధ్యక్షులు కక్కెర్ల సందీప్,మంథని మండల అధ్యక్షులు శైలెందర్, రామగిరి మండల అధ్యక్షులు నవీన్ పాల్గొన్నారు

## ఘనంగా మల్లు స్వరాజ్యం రెండవ.వర్ధంతి




ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/నాగార్జున సాగర్ నియోజక వర్గం/నిడమనూరు

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ శాసన సభ్యురాలు,వీరనారి మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిడమనూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీనులు మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో మల్లు స్వరాజ్యం పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని వారన్నారు.నిజాంకు వ్యతిరేకంగా, జమీందారీ,జాగీర్ దారి వ్యవస్థపై,ప్రజలను చైతన్య పరుస్తూ రహస్య జీవితాన్ని గడుపుతూ అనేక పోరాటాలు చేసిందని వారన్నారు. గ్రామాలలో విసునూరి రామచంద్రారెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా, తెలంగాణలో,రజాకార్ల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి గ్రామ స్వరాజ్యాలను స్థాపించడంలో స్వరాజ్యం పాత్ర కీలకమని వారన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా తెలంగాణలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది అమరులు అయ్యారని,10 లక్షల ఎకరాల భూమి ఎర్రజెండా నాయకత్వన పేదలకు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు.నేటికీ గ్రామాల్లో ప్రజలు,పేదలు భూములు కలిగి ఉన్నారంటే అది ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితమేనని వారన్నారు, భూస్వాములు,పెత్తం దారులు,రజాకారులు గ్రామాలలో మహిళలపై చిత్రహింసలు గురి చేస్తున్నప్పటికీ మొక్కవోని ధైర్యంతో పోరాటంలో పాల్గొని, మహిళలకు ఆదర్శంగా నిలిచిందని, మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి మహిళలకు ఆదర్శమని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య,కుంచెం శేఖర్,మలికంటి చంద్రశేఖర్,తోటపల్లి బాల నారాయణ,బొడ్డు లింగయ్య,వింజమూరి పుల్లయ్య,వింజమూరు శివ, మెరుగురాములు, బొజ్జ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించిన మున్సిపాలిటీ కౌన్సిలర్

ప్రజ గొంతుక ప్రతినిధి నక్కల

లింగారెడ్డి అనుముల మండలం



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్ వారి యొక్క ఇంటి పన్ను చెల్లించారు అదేవిధంగా హాలియా మున్సిపాలిటీ ప్రజలు ఇంకా ఎవరైనా చెల్లించని వారు ఉంటే ఇంటి పన్ను బకాయి పై వచ్చే వడ్డీ 90 శాతం డిస్కౌంట్ తో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు.

# మంథని లేబర్ అధికారి కార్యాలయం పై విజిలెన్స్ విచారణ జరపాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గౌ౹రె%శీ%కల సురేష్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చి 19




మంథనిలోని కార్మిక శాఖ కార్యాలయం అవినీతి అక్రమాలకు లంచగొండి అధికారులకు దళారులకు కేరాఫ్ గా మారిపోతుందని

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గౌ౹రె%శీ%కల సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథని లేబర్ ఆఫీస్ పరిధిలో లేబర్ కార్డు మంజూరు, లేబర్ కార్డు దారులకు లబ్దిని మంజూరు చేసే ప్రక్రియలో లంచాలు డిమాండ్ చేస్తున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డు అదుపు లేకుండా అందిన కాడికి అమాయకులను దండుకుంటున్నారని ఆరోపించారు. అడిగినంత డబ్బులిస్తే చాలు అర్హులు కాకున్నా లేబర్ కార్డు మంజూరు జారీ చేస్తుండడం గమనార్హం . లేబర్ కార్డుల మంజూరు వ్యవహారంలో అనేక అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. మంథనిలోని ఏఎల్ వో కార్యాలయంలో లేబర్ కార్డు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా దర్జాగా కొనసాగుతుందన్నారు.

లేబర్ అధికారికి ఒక పదిమంది దాకా పనిచేసే ఇతర దళారులను ఏర్పరచుకొని అందులో ఒక దళారి ఆన్లైన్ సెంటర్ ద్వారానే లేబర్ కార్డు మరియు లేబర్ కార్డు పై వచ్చే పెళ్లి కానుక మరియు డెత్ క్లైములు వీటిపై ఏది ముందుకు సాగాలన్న కూడా ఆన్లైన్ సెంటర్ ద్వారా వస్తేనే ఫైలు ముందుకు కదిలేను లేకుంటే లబ్ధిదారుడు చెప్పులు అరిగేలా తిరిగినా కూడా మోక్షం లభించని లేబర్ ఆఫీసర్ ఈ విధంగా అందిన కాడికి దండుకుంటున్నారు.

ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక ప్రయోజనం పొందాలంటే ఆ లబ్ధి కార్మికునికి చేరాలంటే ఏఎల్ వో సంతకం తప్పనిసరి అవుతోంది

ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక ప్రయోజనం కార్మిక కుటుంబాల నామిని ఖాతాలో చేరాలంటే లేబర్ అధికారితో పాటుగా సిబ్బందికి కూడా ముడుపులు ముట్ట చెప్పాల్సిందే లేకుంటే వారికి ఒక రూపాయి కూడా రాకుండా అనేక ఆంక్షలు అడ్డంకులు సృష్టిస్తున్నారు.

ఇలా ప్రతిదీ అవినీతి మత్తులో తూలుతున్న మంథని లేబర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి లీలలు త్వరలో మొత్తం బయటకు వస్తాయని అన్నారు.

మంథనిలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ కార్యాలయంలో బారి కుంభకోణం జరుగుతుందని ఇట్టి కుంభకోణంపై త్వరలో విజిలెన్స్ అధికారులను కలుస్తామని అదేవిధంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ పెద్దపల్లి , జిల్లా కమిషనర్ ఆఫ్ లేబర్ కరీంనగర్ తో పాటు జిల్లా కలెక్టర్ రాష్ట్ర లేబర్ కమిషనర్ నీ కలిసి మంథనిలోని లేబర్ కార్యాలయంలో జరుగుతున్న కుంభకోణంపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తాము.పాలగు ప్రభావతి ఐద్వా జిల్లా కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ /నల్లగొండ:



మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా జీకే అన్నారంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని వారి ఆశయాలు కొనసాగిస్తామని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు.ఈ రోజు జీకే అన్నారం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నల్గొండ ఆధ్వర్యంలో సంకల్ప హాస్పిటల్ , ప్రభుత్వ పి హెచ్ సి రాములబండ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఆనాడు దున్నేవాడికే భూమి కావాలని పెట్టి చాకిరి విముక్తి కావాలని మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. భూమి భుక్తి విముక్తి పోరాటాలు ద్వారానే నిజాం నిరంకుశ జాగీర్ దేశముకుల పాలన అంతమైందని అన్నారు. మల్లు స్వరాజ్యం తన పదకొండవ ఏట నుండి ప్రజా ఉద్యమాలలో పాల్గొని తుంగతుర్తి కి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై తన జీవితాంతం ప్రజల కోసం పోరాడిందని అన్నారు. నేటి పాలకులు మద్యం మత్తు పదార్థాలు నియంత్రించడంలో ఘోరంగా విఫలం చెందుతున్నాయని అన్నారు.

ప్రజలు విద్యా వైద్యం ఉపాధి కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని గ్రామాలలో వృద్ధులు పిల్లలు సరియైన పౌషక ఆహారము లేక సరియైన వైద్యం చేయించుకోలేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా అత్యధిక మంది ప్రజలు తమ ఆరోగ్యాలను పరీక్షించుకొని ఉచితంగా మందులు పొందారని అన్నారు.రాములబండ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రభుత్వం వారిచే డాక్టర్ తిరుమల్ డాక్టర్ భాస్కర్, పద్మ సూపర్వైజర్ ,మరియు నల్లగొండ పట్టణం ప్రకాశం బజార్ లో గల సంకల్ప ఆసుపత్రి బృందం డాక్టర్ కరీముల్లా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీ లీనా మాధురి గైనకాలజిస్ట్, డాక్టర్ ప్రజ్వల చిన్న పిల్లల డాక్టర్లు ,పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున కమిటీ సభ్యురాలు కొండ అనురాధ గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న మండల కమిటీ సభ్యులు బోల్లు రవీందర్ కుమార్ సంకల్ప ఆసుపత్రి సహాయకులు రాము శ్రీకాంత్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారుకొండ అనురాధ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఐద్వా నల్లగొండ.పాల్గొన్నారు.

# గ్రామంలో ఉచిత కార్పొరేట్ వైద్యం






-సామాజిక సేవలు అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామంలో కీర్తిశేషులు ఆముదాల హనుమారెడ్డి వారి కుమారులు ఆముదల మల్లారెడ్డి, ఆముదల భూపాల్ రెడ్డి, ఇంద్రారెడ్డి లా ఆధ్వర్యంలో వాస్విక్ ఫౌండేషన్ వారి సహకారంతో హెూప్ ఆప్ హ్యాండ్ వారి సౌజన్యంతో మల్టీ మెగా ఉచిత వైద్య శిబిరంస్థానికరైతువేదికలోనిర్వహించారు.సుమారు 450 మందికి వైద్యం అందించిగా,ఇందులోఊపిరితిత్తులు ,గుండె,శ్వాస సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఎక్స్రేలు తీసారు. బిపి,షుగర్, జనరల్ దంత,కంటి,రక్త పరీక్షలు నిర్వహించారు.వారికి కావలసిన మందులు, గోలీలు ఉచితంగా అందించారు. ఎస్ ఐ సతీష్ మాట్లాడుతూ ఇది ప్రజలకు ఉపయోగమైన కార్యక్రమం అని గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేసిన వాస్విక్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, నూకల భాస్కర్ రెడ్డి, గౌరవ సలహాదారుడు నిడిగొండ శ్రీనివాస్, ఉప్పలపాటి హేమంత్, డా:కెన్నెడీ, జయరాజ్ గౌరవ సలహాదారు వేలాద్రి పాల్గొన్నారు,

## ఆత్మీయ మిత్రుడికి సన్మానం



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితమైన నూకల బాల్ రెడ్డి ని తన ఆత్మీయ మిత్రుడు రంగు అశోక్ శాలువాలతో సత్కరించి, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూకల బాల్ రెడ్డి ని మండల అధ్యక్షుడిగా నియమించినందుకు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి నాయకత్వంలో రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## మండల అధ్యక్షుడు కి ఘన సన్మానం




ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా నియమితమైన నూకల బాల్ రెడ్డి ని తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాలువలతో సత్కరించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పయ్యావుల రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట చందు ,మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అబ్బసాని కుమారస్వామి,రంగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

బుధవారం 20 మార్చి 2024

# ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యతతో పనిచేయాలి





**-జిల్లా ఎన్నికల అధికారి బి .ఎం. సంతోష్**

ప్రజా గొంతుక గద్వాల టౌన్.

సాధారణ లోకసభ ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యతతో పని చేయాలనీ, వారికీ సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఐ డి ఓ సి సమావేశ మందిరములో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టికల్ సర్విలేయన్స్, వీడియో వివింగ్ సర్వేలేన్స్, బృందాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని అధికారులకు తెలిపారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలేయన్స్ టీం బాధ్యతలను తెలియజేశారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా పెట్టి విస్తృత తనిఖీలు నిర్వహించి అక్రమంగా నగదు మద్యం రవాణాను అరికట్టాలన్నారు. ఏప్రిల్ 18 నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు నిరంతరంగా టీములన్ని చురుకుగా పనిచేయాలన్నారు. సి- విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి 100 నిమిషాలలో పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా 50 వేలకు మించి నగదును తీసుకొని వెళ్తే కచ్చితంగా ఆధారాలు చూపించాలని, లేకుంటే అట్టి నగదును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. 10 లక్షల వరకు స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కమిటీ ద్వారా పూర్తి ఆధారాలను పరిశీలించిన పిదప విడుదల చేయడం జరుగుతుందని, అంతకంటే ఎక్కువ ఉన్న నగదును ఇన్ కం టాక్స్ అధికారుల పరిధిలోకి వెళుతుందన్నారు. నగదు స్వాధీనం చేసుకునేటప్పుడు ఖచ్చితంగా వీడియో కవరేజ్ చేయాలని సూచించారు.

గతంలో జరిగిన లోపాలను సరి చేసుకుని పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు కల్పించే విధంగా క్షేత్రస్థాయిలో సన్నద్ధమవ్వలని, పార్లమెంట్ ఎన్నికలలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. డి. ఓ. రామ్ చందర్, డి. ఆర్. డి. ఓ నర్సింగ్ రావు, ఎఫ్ యస్ టి ,యస్ యస్ టి, వి యస్ టి, వి వి టి బృందాలు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న హ్యాండ్ పంపులు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం అంజనాపురం గ్రామంలో హ్యాండ్ పంపు చుట్టూ చేరిన మురికి నీరు హ్యాండ్ పంపు పక్కనే తూములు ఉండడంతో అవి కూడా మట్టితో పూడుకుపోయి వాటర్ ఎటు పోవడానికి అవకాశం లేకుండా పోయింది. అసలే ఎండాకాలం గ్రామంలో చాలావరకు హ్యాండ్ పంపులు అంతరించిపోతున్నాయి. అటువంటి తరుణంలో పనిచేస్తున్న హ్యాండ్ పంపును కూడా పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని చాలాసార్లు కంప్లైంట్ చేశామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హ్యాండ్ పంపు చుట్టూ ఉన్న వ్యర్థాలను, మురుగునీటిని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జాకీర్ హుస్సేన్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కో-ఆప్షన్ సభ్యుడిగా షేక్ జాకీర్ హుస్సేన్ గెలుపొందటంతో కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేశారు.మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధిర మండలంలో కాంగ్రెస్ పార్టీ మొదటి గెలుపని, రాబోయే కాలంలో మధిర మండలం, పట్టణం అన్ని పదవుల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఆధ్వర్యంలో 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలుచేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో లింకు రోడ్లకు 350 కోట్ల రూపాయలు మంజూరు చేసి వెంటనే శంకుస్థాపనలు చేయడం జరిగింది అన్నారు.. రాబోయే కాలంలో మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొండెం లలిత, ఆవుల తులసమ్మ, ఐలూరి రామ కోటమ్మ, చిలకపర్తి జయరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు



చిలువేరు బుచ్చిరామయ్య, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు షేక్ బాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, తలుపుల వెంకటేశ్వర్లు, పతేపరపు సంగయ్య, ఆవుల కిరణ్, కోట డేవిడ్, బుల్లెద్దు రాజేంద్ర ఐలూరి సత్యనారాయణరెడ్డి మైలవరపు చక్రి ,ఆదిమూలం శ్రీనివాసరావు మొదలవారు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా టీఎం హెచ్పీఎస్ సోషల్ మీడియా చైర్మన్ గా షేక్ షాహిద్ నియామకం



ప్రజా గొంతుక/ కేసముద్రం /మార్చి/19

మహబూబాబాద్ జిల్లా: కేసముద్రం మండలం అర్పనపల్లీ గ్రామానికి చెందిన షేక్ షాహిద్ నీ తెలంగాణా ముస్లిం హక్కుల పోరాట సమితి సోషల్ మీడియా చైర్మన్ గా నియమించిన తెలంగాణా రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ %పీూ% అజీమ్.తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులు మరియు రాష్ట్ర నాయకులకు షాహిద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# కుమారుడి జన్మదినం సంధర్బంగా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం..!

ముఖ్య అతిధిగా బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

గోధావరిఖని ప్రాంతానికి చెందిన సామాజిక వ్యక్త ఎల్.ఐ.సి ఎజెంట్ బోల్ల చంద్రశేఖర్ వారి కుమారుడు వివేక్ జన్మదిన వేడుకలని స్థానిక తభితా ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఆశ్రమంలోని చిన్నారుల మధ్య కేక్ కటింగ్ నిర్వహించి చిన్నారులకి స్వీట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమానికి బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి ముఖ్య అతిధులుగా హజరై ఆశ్రమంలోని చిన్నారులకి వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ బోల్ల చంద్రశేఖర్ ని అభినందించారు.ఆశ్రమంలోని చిన్నారుల మధ్య వారి కుమారుడి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడమే కాకుండా ఆశ్రమంలోని చిన్నారులకి అన్నధానం చెయ్యడం చాల సంతోషంగా ఉందని అన్నారు.చంద్రశేఖర్ లాగా ప్రతీ ఒక్కతల్లి తండ్రి ఆలోచించాలని అన్నారు.మన ఇంట్లో జరుపుకునే వేడుకల పేరుతో అనవసరమైన ఖర్చులు చెయ్యకుండా ఇలా ఆశ్రమంలోని చిన్నారుల మధ్య వేడుకలని జరుపుకోవాలని అన్నారు. వారికి మనమంతా అండగా ఉన్నామనే భావనని ఆశ్రమంలోని చిన్నారులకి కల్పించాలని ఈ సంధర్బంగా కోరారు..ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు బరుపటి నారాయణ,కందుల పోచం,ఆరెపల్లి




రాజమౌళి మరియు ఆశ్రమ నిర్వహకులు పాల్గోన్నారు.

## ఊరకుంట చెరువులో మృతదేహం లభ్యం



**శోకసముద్రంలో నాగిరెడ్డిపల్లి గ్రామవాసులు %ు% కుటుంబ సభ్యులు ఆదివారం సాయంత్రం నుండి మంగళవారం ఉదయం 6 గంటలకు మృతదేహం లభ్యం**

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//మార్చ్19 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్నటువంటి ఊరకుంట చెరువులోకి చేపల వేటకు ఆదివారం సాయంత్రం తన స్నేహితులతో మెగావత్ శంకర్ 39 సంవత్సరాలు తండ్రి బాల్య నాయక్ నాగిరెడ్డిపల్లి తండా వాస్తవ్యులు తను తన స్నేహితులతో కలిసి ఆదివారం సాయంత్రం చేపల వేటకు రావడం జరిగింది ముగ్గురు స్నేహితులతో వచ్చిన వ్యక్తి ముగ్గురు వ్యక్తులతో రావడం జరిగింది మెగావత్ శంకర్ నాయక్ తన కుటుంబ సభ్యులు తన స్నేహితుల పైన కేసు నమోదు చేయడం జరిగింది పెద్దపులి నాగారం గ్రామంలో ఊరకుంట చెరువులో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించడం జరిగింది నాగిరెడ్డిపల్లి గ్రామం పూర్తిగా శోకసముద్రంగా మారిపోవడం గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు మెగావత్ శంకర్ చావుకి కారణమైన వాళ్లపైన తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని కోరడం జరిగింది పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు

ఆదివారం సాయంత్రం నుండి మంగళవారం ఉదయం డెడ్ బాడీ బయటికి వెళ్లే వరకి నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు చెరువు దగ్గరనే కాపలాగా ఉండడం జరిగింది శంకర్ చనిపోవడం చాలా బాధాకరమని పలువురు నాయకులు తెలియజేయడం జరిగింది

## రోడ్డు వెడల్పులో సహకరిస్తున్న వ్యాపారస్తులకు ధన్యవాదములు



**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ రాజ్ ఠాకూర్**

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

గోదావరిఖని లక్ష్మీ నగర్ లో రోడ్డు వెడల్పు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రతి ఒక్క సింగరేణి క్వార్టర్ తిరుగుతూ అదేవిధంగా రోడ్డుపై షాప్స్ పెట్టుకొని జీవిస్తున్న ప్రతి ఒక్కరిని కలిసి నేనున్నానంటూ మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని వారికి ధైర్యాన్నిస్తూ సహకరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవ సదనం నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.పుల్లారావు




ఎస్ టీ జోసెఫ్ హ్యాపీ ఫీస్ట్ డే సందర్భంగా రెవ . ఫాదర్ గోరంట్ల జోజి మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.రెవ . ఫాదర్ గోరంట్ల జోజి మీకు పునీత జోసెఫ్ మహోత్సవ శుభాకాంక్షలు,మీకు ఆయురారోగ్యాలు, క్రైస్తవ సేవలో ఉన్నత స్థాయికి ఎదగాలని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము.

ఎస్ టీ . జోసెఫ్ ఫీస్ట్ డే సందర్భంగా రెవ . ఫాదర్ గోరంట్ల జోజి తరపున సహోదరుడు గోరంట్ల ప్రసాద్ అన్న వితరణ కార్యక్రమంలో చేయించినందుకు రెవ.ఫాదర్ జోజి మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.


# విశ్వబ్రాహ్మణ సంఘానికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

పలువురు మంత్రులకు వినతిపత్రం అందించిన ఆ సంఘ నాయకులు.

ఇటీవల ప్రభుత్వం 16 కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రి.నెంబర్ 329/2021 రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు చారి ఆధ్వర్యంలో మంగళవారం సంఘ నాయకులు హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు వినతి పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వడ్ల హన్మాండ్లు మాట్లాడుతూ 2009 సంవత్సరంలోనే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్ కు జి.ఓ ఇవ్వడం జరిగిందని,కానీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవటం వలన విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి లాభం చేకూరలేదని, నేడు ప్రభుత్వం ఏర్పాటుచేసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మణులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు ఉన్నారని అందులో సగం మంది చేతివృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారని, నేడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో చేతి వృత్తులు చేసేవారికి సరైన జీవనోపాధి దొరక్క పూట గడవడం కూడా కష్టంగా మారిందని అలాంటి చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణ చారి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంబారుపేట భార్గవి, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి,ఖమ్మం జిల్లా పురోహితులు,జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెకంటి సైదాచారి, జిల్లా మహిళ అధ్యక్షురాలు అబ్బరపుడి నాగమణి,రాష్ట్ర జనరల్ సెక్రటరీ భారతి,జ్యోతి,ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి, బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విషజ్ఞ చారి, బొనకల్ మండల నాయకులు బంగారు అప్పలాచారి, చిట్టినోజు సతీష్ చారి, రావుట్ల లక్ష్మణాచారి, చింతకాని మండల అధ్యక్షులు గంటల వెంకటాచారి ,కార్యదర్శి తోగోటి కోటా చారి, చింతకాని అధ్యక్షుడు గంటల అంజా చారి, ముత్యాల కృష్ణమాచారి,తదితరులు పాల్గొన్నారు.







## అనుముల మండల పరిధిలో మూడు గంటలు కరెంటు నిలిపివేత

ప్రజ గొంతుక న్యూస్/ షేక్ షాకిర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పరిధిలో బుధవారం అనగా రోజు మార్చి 20 తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కరెంటు లైన్ లకి తగులుచున్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు 13కెవిఈ హెచ్ టి సబ్ స్టేషన్,ఈశ్వర్ నగర్ నుండి వచ్చే 33 కెవి హాలియా ఫీడర్ విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున హాలియా సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు హాలియా మున్సిపల్ టౌన్, అనుముల, ఇబ్రహీంపేట్,అనుముల వారి గూడెం,ఈశ్వర్ నగర్,మదారి గూడెం, పేరూరు ,మరియు హజారిగూడెం సబ్ స్టేషన్ ,పరిధిలోని అన్ని గ్రామాలు హజారిగూడెం, అలీ నగర్, నాయుడుపాలెం, చలమారెడ్డి గూడెం, కొట్టాల,వీర్లగడ్డ తండా,ఆంజనేయ తండా ,గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలదు.కావున విద్యుత్ గృహ మరియు వాణిజ్య వినియోగదారులు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించి మీకు కలిగిన అంతరాయమునకు సహకరించగలరని మనవి.ఎ.బాలు ఏ ఈ, హాలియాటి యస్ యస్ పీ డి సి యల్

## ఐస్ క్రీమ్ బండి యజమాని అదుపులో కి తీసుకున్న ఎస్సై



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో నిన్న ఒక వాట్సాప్ వీడియో అంబేద్కర్ సెంటర్ లో బహిరంగ ప్రదేశంలో అసభ్యంగా ప్రవర్తిస్తూ వచ్చిన వీడియో పైన విచారణ చేయగా దానిని చేసినటువంటి వ్యక్తిని గుర్తించి విచారించిన నెక్కొండ ఎస్సై , కాలురం కుర్బియా , సన్నాఫ్ హజారేలాల్, రాజస్థాన్ కు చెందిన వ్యక్తి గా గుర్తించారు, ఐస్ క్రీమ్ బండి నడుపుకుంటూ నెక్కొండ లో ప్రస్తుతం ఐస్ క్రీం అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు ఐస్ క్రీమ్ ఎండాకాలంలో పిల్లలు పెద్దలు ఇష్టపడి తింటుంటారు అతనిపై అసభ్యకరంగా వచ్చిన వీడియో క్లిప్ ఆధారంగా విచారించి ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశామని వరంగల్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి శాంపిల్ తీసుకొని టెస్ట్ ల్యాబ్ కు పంపామని రిపోర్ట్ వచ్చిన తర్వాత అతనిపైన చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని ,నెక్కొండ సీఐ చంద్రమోహన్ , ఎస్ఐ మహేందర్ తెలిపారు.




# భారతీయ జనతా పార్టీ లాబార్థి అభియాన్ సంపర్క్ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్/నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం లాబార్థి అభియాన్ సంపర్క్ లో బాగంగా పెద్దవూర మండల కేంద్రంలో ఎస్ఎస్ఆర్ గెస్ట్ హౌస్ లో భారతీయ జనతా పార్టీ పెద్దవూర మండల అధ్యక్షుడు ఎరుకొండ నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ భారతీయ జనతా పార్టీ నియోజవర్గ ఇంచార్జి శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ పెద్దవూర మండలంలో ఉన్న భారతీయ జనతా పార్టీ భూత్ అధ్యక్షులు మండల కమిటీలు కన్వీనర్లు అందరూ పాల్గొన్నారు ప్రతి ఒక్క బూత్ అధ్యక్షులు కేంద్ర ప్రభుత్వం పథకాలను లబ్ధి పొందినవారిని గుర్తించి వారందరికీ భారతీయ జనతా పార్టీకి ఓటేయాలని సూచించడం జరిగింది ఈసారి నల్గొండ పార్లమెంటు లో కాషాయం జండా ఎగరడం కాయం అని ఆమె అన్నారు అనంతరం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను చూసి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి భారతీయ జనతా నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాలు నివేదిత రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది చేరిన వారిలో తుంగతుర్తి బసిరెడ్డిపల్లి గేమ్యా నాయక్ తండ కొత్తలూరు నుండి అధిక సంఖ్యలో బిజెపి కండువా కప్పి పార్టీలో జరిగింది దుగ్యాల వెంకన్న ,బైరు సైదులు, సభావట్ నవీన్ నాయక్, తుడుం వెంకన్న , తుడుం కిరణ్ ,రవి, అంజయ్య ,వెంకటయ్య బాలు ,రాజు, తదితరులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెందోటి శిరీష , జిల్లా ఎస్టీ మోర్చా అధికార ప్రతినిధి రమావత్ దినేష్ నాయక్,ఎస్టీ మోర్చా అసెంబ్లి కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల సరేష్, పల్లెబోయిన ఆంజనేయులు మండల ఉపాధ్యక్షులు బుక్క వీరేశం ,జిల్లా వెంకటయ్య, యువ మోర్చా అధ్యక్షులు కంభంపాటి రవి,ఎస్టి మోర్చా అధ్యక్షులు నెహ్రూ నాయక్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఎరుకోండ పద్మ ,మండల అధికార ప్రతినిధి చంద వెంకట్ రెడ్డి ,మండల కార్యదర్శి చందా లింగారెడ్డి, మండలంలో ఉన్న బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





## మంచిర్యాల.పోలీస్ శాఖ నిర్వహించె పెట్రోల్ పంపు లో ఉద్యోగ అవకాశాలు

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసవులు



ప్రజా గొంతుక న్యూస్.మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో నిర్వహించే ఇండియన్ ఆయిల్ కంపెనీ పెట్రోల్ పంపు నందు పెట్రోల్ ఫిల్లింగ్ -15, ఎయిర్ ఫిల్లింగ్ -02, స్కావేంజర్స్ -01 గా.పనిచేయుట కోసం మంచిర్యాల జిల్లా వారు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఇట్టి దరఖాస్తులను మంచిర్యాల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న నూతన పెట్రోల్ పంపు లో అప్పగించాలి. ఏదైనా సమాచారం కొరకు ఆర్మడ్ రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ 96522 25673 నెంబర్ కు సంప్రదించగలరని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) 22 శు క్రవారం వరకు చివరి అవకాశమని ఒక ప్రకటనలో తెలిపారు.

## పిడిఎస్ బియ్యాన్ని వాహనాన్ని సీజ్ చేసిన పోలీసులు



ప్రజా గొంతుక /గూడూరు /మార్చి / 19

గుండెంగా గ్రామంలో తుర్కపల్లి కి చెందినటువంటి గుగులోతు బాలు అనే వ్యక్తి ఒక ట్రాలీ ఆటోలో సుమారు నలబై అయిదు క్వింటాల ప్రభుత్వ పంపిణీకి ఉపయోగించే పిడిఎస్ బియ్యాన్ని తీసుకొని వెళ్తూ గూడూరు పోలీస్ వారికి దొరకగా అశోక్ లేలాండ్ వాహనాన్ని మరియు బియ్యాన్ని సీజ్ చేసి సదరు గుగులోత్ బాలు పై కేసు నమోదు చేయడం జరిగింది.

# దేశంలో మరోసారి మోడీ సర్కార్

మహేశ్వరం నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం..

ప్రజాగొంతుక//ప్రతినిధి// మహేశ్వరం//మార్చ్19 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము

మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సీకేర్ %ఢ% టికేర్ కన్వెన్షన్ హాల్ బడంగ్పేట్ లో మహేశ్వరం అసెంబ్లీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే లిశ్రీ కాటేపల్లి వెంకటరమణారెడ్డి

బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్

శ్రీ అందెల శ్రీరాములుయాదవ్ పాల్గొన్నారు..

అనంతరం కామారెడ్డి ఎమ్మెల్యే కటేపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలందరూ బిజెపిని స్వాగతిస్తున్నారు రాబోయే ఎన్నికల్లో కూడా మూడవసారి నరేంద్ర మోడీని ప్రధానిగా చూడాలని దేశ ప్రజలు కోరుకుంటున్నరూ అలాగే చేవెళ్ల పార్లమెంట్లో కూడా ప్రజలు భారీ మెజారిటీతో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం లో కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా ఎంతో శ్రమించి కష్టపడ్డారు వారందరికీ ధన్యవాదాలు నైతికంగా విజయం మనదే మీరు ఎక్కడ కూడా ఆధార్యపడవలసిన అవసరం లేదు ఎల్లవేళలా మీకు తోడుగా ఉంటా మన ప్రత్యర్థి దొంగ ఓట్లతో గెలిచింది అని వారికి కూడా తెలుసు. ఈ దొంగ ఓట్లను వెంటనే గుర్తించి తొలగించాలని అధికారులకు సూచించారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇంతకు పైఎత్తుగా దేశం కోసం ధర్మం కోసం న్యాయం కోసం వేసే ఓటు కాబట్టి ప్రతి బూత్ స్థాయి కార్యకర్త నాతో పాటు కంకణం కట్టుకొని కష్టపడి పని చేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు కార్యకర్తలకు కోరుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, జాతీయ కిసాన్ మోర్చా





కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్య యాదవ్, కొలను శంకర్ రెడ్డి, మహేశ్వరం మండల ఎంపీపీ కొండే వెంకటేష్, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాటేకర్ మధుమోహన్, మహేశ్వరం నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఈనెల 21న హుండీ లెక్కింపు కార్యక్రమం

ప్రజా గొంతుక గద్వాల టౌన్..........

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల భీమేశ్వర స్వామి వార్ల ఉండి లెక్కింపు ఈనెల 21న గురువారం నాడు ఉదయం 9:30 గంటల నుండి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్. పురేందర్ కుమార్ తెలిపారు.

కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమము నందు పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలియజేశారు.



# బండలాగుడు పోటీలను ప్రారంభించిన జడ్పీటీసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





ప్రజా గొంతుక: రంగారెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట్ మండలంలోని భైరా?న్ పల్లె గ్రామంలో సోమవారం జరిగిన బండలాగుడు పోటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంపేట జడ్పిటిసి తాంౘ్ర విశాల శ్రవణ్ రెడ్డి,ఈ సందర్భంగా జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ "విలేజ్ ఒలంపిక్స్" నీ తలపించే విధంగా షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట్ మండలంలో ఎంతో ప్రత్యేకత సంతరించుకున్న ఇట్టి బండలాగుడు పోటీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారని, ఈ బండలాగుడు పోటీలు మండలంలోని వివిధ గ్రామాలైన కేశంపేట్, కాకునూరు, అల్వాల, కొత్తపేట, భైరా?న్ పల్లె గ్రామాల్లో ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని తెలియజేశారు. తెలంగాణ మరియు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ఈ పోటీల్లో పాల్గొనడానికి పోటీ దారులు తమ ఎడ్లను తీసుకుని వచ్చి ఈ పోటీలలో పాల్గొంటారు, విజేతలకు ప్రత్యేక బహుమతులు ఇవ్వబడతాయి అని పేర్కొన్నారు.

# లీటర్ల కొద్ది నకిలీ సాస్ ను పట్టుకున్న పోలీసులు







ప్రజా గొంతుక :తెలంగాణ బ్యూరో

కేటుగాళ్లు మోసాల్లో కొత్త పంథాలు ఎంచుకుంటున్నారు. మార్కెట్లో,డిమాండ్ ఉన్న వాటికి నకిలీ తయారు చేసిసొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్శంషాబాద్ లో నకిలీ సాస్ తాయారు చేస్తున్నముఠాను పోలీసులుమంగళవారంఅరెస్ట్ ,చేశారు.ప్రాణాంతకమైనరసాయనాలతో ఓ ముఠా సాస్ను తయారు చేస్తోందన్న సమాచారంతో దాడులు నిర్వహించారు. హానికర రసాయనాలు, సింథటిక్ రంగులతో సాస్ ను ఈ ముఠా తయారు చేస్తోంది.772 లీటర్ల కల్తీ సాస్, 30 లీటర్ల ఎసిటిక్ ఆసిడ్,ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. శ్రీ బాలాజీ ఇండస్ట్రీపై దాడి చేసి రూ.3.50 లక్షలు,విలువ చేసే కల్తీ సాస్ ను శంషాబాద్ ఎస్వోటీపోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



కష్టపడి పని చేసే కార్యకర్తలకు తగు గుర్తింపుని ఇవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు ఘనపూర్ వెంకటయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు అన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో దోమ మరియు కులకచర్ల మండలాలకు సంబంధించిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం దోమ మండలం మైలారం గ్రామంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని వారికి సముచిత స్థానం కల్పించాలని అన్నారు. బిజెపి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామని, ఎవ్వరూ కూడా అధైర్యపడవద్దు అని అన్నారు. అంతకుముందు పార్టీ పరిస్థితులపై ప్రత్యేక చర్చ జరిపారు.

ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమాలు జరిగినా, కార్యకర్తలకు సరైన సమాచారం ఉండటం లేదని, ఎన్నికల ముందు వరకు ఎంతో కష్టపడి పనిచేసిన తమను పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తంచేశారు. కొంతమంది వ్యక్తులు పార్టీని పూర్తిగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇటీవల ప్రకటించిన మండల అధ్యక్షుల ఎంపిక అందుకు నిదర్శనం అన్నారు. ఇలాగే కొనసాగితే నిజమైన కార్యకర్తలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా పార్టీ పెద్దలు దృష్టి పెట్టాలని అన్నారు.అనంతరం వెంకటయ్య గౌడ్ మరియు కేశవులు వారిని సంజాయించే ప్రయత్నం చేశారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తాము అండగా ఉంటామని, పార్టీ కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలో తీసుకొని రావడం కోసం, నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయడం కోసం, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. దేశంలో గెలవబోయే 400 స్థానాలలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కూడా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యక్తులకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీకి ప్రాధాన్యతనిస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడదామని, వచ్చే ఎన్నికలకు గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకుంటూ కార్యకర్తలు అందరిని సమిష్టిగా ముందుకు తీసుకొని పోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్యకర్తల మధ్యలో ఉన్నటువంటి ఇబ్బందులను పార్టీ అధిష్టానం దృష్టికి తప్పకుండా తీసుకువెళ్తామని, దానికి పూర్తిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు హరికృష్ణ బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాంరెడ్డి, కులకచర్ల మాజీ అధ్యక్షుడు మహిపాల్, పరిగి మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు మల్లేష్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, హనుమంతు, మల్లేష్, కేశవులు ఆంజనేయులు దోమ మహేష్ నర్సింలు,బీరప్ప మొగులయ్య ప్రతి గ్రామ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ లో స్టేట్ టాప్ ర్యాంకు సాధించిన విద్యార్థులు



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్, నియోజకవర్గం,అనుముల మండలం, హాలియా లోని,వి ఎస్ ఆర్ హై స్కూల్ విద్యార్థులు,ఐఐటి లో స్టేట్ టాప్ ర్యాంకు సాధించడం పట్ల,వి ఎస్ ఆర్ హై స్కూల్ యాజమాన్యం, కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ వెంకట్ సార్ హర్షం వ్యక్తం చేస్తూ,విద్యార్థులని అభినందించారు.

## పేద విద్యార్థులకు కొండంత అండ : బిజెపి దోమ మండల అధ్యక్షుడుశేరి.రాంరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

పేద విద్యార్థులకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కొండంత అండగా నిలుస్తున్నారని దోమ బిజెపి మండల అధ్యక్షుడు శేరి. రాంరెడ్డి అన్నారు. కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలేపల్లి ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు రూపాయలు 2500 చెక్కులను అందించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి విధ్యార్థులకు పంచి పెట్టారు. రాంరెడ్డి మాట్లాడుతూ.... పదవ తరగతిలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు రూపాయలు 3000 అదేవిధంగా పేద విద్యార్థులకు 2500 రూపాయలను అందిస్తూ అండగా ఉంటున్నారు అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు. పేదలందరికీ తనవంతుగా సహాయం చేస్తున్న విశ్వేశ్వర్ రెడ్డి సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో పాలేపల్లి మాజీ సర్పంచ్ యశోద తిరుపతయ్య సాగర్, బీజేపీ మండల కార్యదర్శి నర్సిములు, గ్రామ పెద్దలు అజయ్ కుమార్ రెడ్డి, మల్లేష్ ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, కోఆర్డినేటర్ సురేష్ రాథోడ్, శ్రీనివాస్ గ్రామ యువకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులను అందించిన జిల్లా కలెక్టర్



ప్రజా గోంతుక న్యూస్ ప్రతినిధి

కామారెడ్డి జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, మనీ మేనేజ్మెంట్ అంశాలకు సంబంధించి నిర్వహించిన వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం నినాదాలు రాయడం వంటి అంశాలలో అడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని జి. రక్షిత, ఎనిమిదవ తరగతికి చెందిన శృతిక మొదటి స్థానాలను పొందారు. మంగళవారం జరిగిన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులకు బహుమతులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందించారు

## పెద్దపులి నాగారం గ్రామంలో చిరుజల్లుల వర్షం





ప్రజాగొంతుక//ప్రతినిధి// మహేశ్వరం//మార్చి 19 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు చిరుజల్లుల వర్షం కురవడం జరిగింది వేసవికాలం ఉండడంతో ప్రతి ఇంట్లో వేడిగాలు వేస్తున్న సమయంలో చిరుజల్లులు పడడం గ్రామస్తులు ఆర్షం వ్యక్తం చేస్తున్నారు

## మల్లు స్వరాజ్యం స్పూర్తితో యువతరం పోరాడాలి



సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కామ్రేడ్ స్వరాజ్యం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకీ పట్టి ముందుండి పేద ప్రజల సమస్యల కోసం పోరాటం చేసిన వీరనారి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో భూస్వామి కుటుంబంలో జన్మించి, ఆమె చిన్ననాటి నుండి ఎర్రజెండా భుజాన వేసుకొని భూస్వాములకు వ్యతిరేకంగా రజాకారులతో పోరాటం చేసిన వీరవనిత అని, జమీందారులను, రజాకార్లను గడగడలాడించిన వీరవనిత అని అన్నారు.మల్లు స్వరాజ్యం తుంగతుర్తి నియోజకవర్గ సిపిఎం పార్టీ ఎమ్మెల్యే పనిచేశారు అని, ఆమె ఆశయ సాధన కోసం యువతరం ఆమె అడుగు జాడల్లో నడవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎడ్ల నరసింహ, రాజు నాయక్, లంకల పెల్లి మల్లేష్, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొని జోహార్లు అర్పించారు.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం కేంద్రంలో కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక విజ్ఞాన కేంద్రం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణా రెడ్డి ,మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,పాల్గొని మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్ట్ నాయకత్వంలో సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటములో ఆమె చిన్న తనంలో బందుకు చేతబట్టి భూస్వాములకు,నైజాం రజాకారులను తరిమికొట్టిన వీర వనిత విప్లవ ధృవతార కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భూస్వామ్య వర్గంలో పుట్టినా పీడిత వర్గాల కోసం తుది శ్వాస వరకు పని చేశారని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా ,మున్సిపల్ కార్యదర్శి బందారునర్సింహా, కొండెం శ్రీశైలం,ఆడిమూలం నందీశ్వర్ , కొంతం శ్రీనివాస్ రెడ్డి,బత్తుల దాసు,బాతరాజు దశరథ,ఇట్టబోయిన శేఖర్ నూనె సాలయ్య,బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ 22 వ వార్షికోత్సవం



ప్రజా గొంతుక మార్చి 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ 22వ వార్షికోత్సవం మంగళవారం నాడు ఘనంగా జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం మంగళతోరణం అనంతరం స్వామివారికి పాలాభిషేకం,పంచామృతాభిషేకం,తమలపాకుపూజ నిర్వహించారు.పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరింపజేసి,పుష్పాలతో పూలదండలతో అలంకరణ చేసి పూజలతో జై ఆంజనేయ, జై శ్రీరామ్ అంటూ భక్తులు హనుమాన్ చాలీసాను పటించారు.కొత్తగూడెం చెందిన మూలగుండ్ల జగన్నాథం,శకుంతల దంపతులు స్వామివారి పూజలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఆలయ పూజారి ముకుందల సత్యనారాయణ శాస్త్రి,సురేష్ శర్మలు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ కమిటీ అధ్యక్షులు శనగపాటి రవి ఆధ్వర్యంలో నిర్వహినిర్వహించిన ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరైన భక్తులకు స్థానిక వ్యాపారి బిక్కుమల్ల సుధాకర్,శాంతి దంపతులు,మిరియాల అవినాష్ దంపతులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులతోపాటు,హనుమాన్ చాలీసా టీం సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకుందాం

ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకుందాం

**ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో ఆర్ ఆర్ గౌడ్**




ఓటంటే ఒట్టి మాట కాదు
ఓటంటే తలరాతను మార్చే ఆయుధం
ఓటంటే నోటుకు అమ్ముకునేది కాదు
ఓటంటే ప్రజాస్వామ్యాన్ని గెలిపించే అస్త్రం
ఓటంటే ఇంకు చుక్క వొట్టి మాట కాదు
ఓటంటే వ్యవస్థనే మార్చే వెలుగు రేఖ
ఓటంటే చిత్తుకాగితం కాదోయి
ఓటంటే మత్తుకు అమ్ముకునేది కాదు
ఓటంటే నాయకుని ప్రశ్నించేతత్వం
ఓటంటే దేశ పురోగతికి నాంది
ఓటంటే పేదల బతుకులు మార్చే బ్రహ్మాస్త్రం
ఓటంటే రాజ్యాంగం కల్పించిన హక్కు
ఓటంటే ప్రజల గుండెచప్పుడు
ఓటంటే నోటుకు అమ్ముకునే వస్తువు కాదోయి
ఓటంటే బలమైన ఆయుధమే
ఓటంటే చిత్తు కాగితం కాదోయి
ఓటంటే ప్రజా గొంతుక కాదోయ్
ఓటు అంటే మీ సొంత ఆయుధం
ఓటంటే నాయకున్ని ఎన్నుకునే ఆయుధం
ఓటంటే నీ తలరాతను మార్చే నేస్తం
ఓటంటే గర్వంగా జీవించేలా ఆయుధం
ఓటంటే రాచరికపు పీఠం కాదు
ఓటంటే వాగ్దానాల వర్షం కాదోయి
ఓటంటే వమ్ముకాని హర్షాతిరేకం
ఓటంటే ఎన్నికల యుద్ధం కాదు
బాధ్యతగా వేసే ఓటే ప్రగతికి అద్దం
ఓటంటే దేశ గౌరవాన్ని పెంచే ప్రతిబింబం
ఓటంటే చీకటి జీవితాలకు వెలుగునిచ్చే ఆయుధం
ఓటు అనే ఆయుధాన్ని సరిగా ఉపయోగిద్దాం దేశ గౌరవాన్ని కాపాడుదాం,,,,

- వి.జానకి రాములు గౌడ్

## అనుముల మండల పరిధిలో మూడు గంటలు కరెంటు నిలిపివేత

ప్రజ గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి
అనుముల మండలం



అనుముల మండలం పరిధిలో బుధవారం అనగా రోజు మార్చి 20 తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కరెంటు లైన్ లకి తగులుచున్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు 13కెవిఈ హెచ్ టి సబ్ స్టేషన్, ఈశ్వర్ నగర్ నుండి వచ్చే 33 కెవి హాలియా ఫీడర్ విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున హాలియా సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు హాలియా మున్సిపల్ టౌన్, అనుముల, ఇబ్రహీంపేట్,అనుముల వారి గూడెం, ఈశ్వర్ నగర్, మదారి గూడెం, పేరూరు మరియు హజారిగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు హజారిగూడెం, అలీ నగర్, నాయుడుపాలెం, చలమారెడ్డి గూడెం, కొట్టాల, వీర్లగడ్డ తండా,ఆంజనేయ తండా గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలదు. కావున విద్యుత్ గృహ మరియు వాణిజ్య వినియోగదారులు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించి మీకు కలిగిన అంతరాయమునకు సహకరించగలరని మనవి. ఎ.బాలు ఏ ఈ, హాలియాటి యస్ యస్ పీ డి సి యల్

## జనగామ ఎక్స్-సర్వీస్‌మెన్ అసోసియేషన్ కమిటి ఎన్నిక




**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ( మార్చి19):**తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు

కల్నల్ డా. మాచర్ల బిక్షపతి సమక్షంలో జనగామ మాజీ సైనికు లందరూ మంగళవారం జనగామలో సమావేశమై నూతనంగా జిల్లా ఎక్స్-సర్వీస్‌మెన్ అసోసియేషన్ కమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి అరవిందాచారి,సంయుక్త కార్యదర్శి కృష్ణమూర్తి,కోశాధికారి యూసుఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు,యూత్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ నరేష్,వీరనారి కార్యదర్శి గడ్డం కవితలను ఎన్నుకున్నారు.

# జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం

ప్రజా గొంతుక గద్వాల టౌన్.......

. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వి . దివ్య శివాని జన్మదిన సందర్భంగా వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ శ్రీదేవి లు అన్న సమర్పణ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమం నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరఫున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116






రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# గర్భిణీలకు పోషక ఆహారం పై అవగాహన సదస్సు

## తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టం

**-సి డి పి ఓ హైమావతి**

పెద్దవంగర మార్చి19(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండలం వడ్డె కొత్తపల్లి గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ యాక్టివిటీస్ మరియు పోషకాహారం పైన పూర్తిగా గర్భిణీలకు,బాలింతలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీ.డి.పీ.ఓ హైమవతి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన గర్భిణీలు రోగ నిరోధక శక్తి కాపాడుకుంటారని అన్నారు అంతే కాకుండా తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమని అన్నారు బాలింతలు పిల్లలకు పాలు సరిగా ఇవ్వకపోవడం వలన పిల్లలకు వచ్చే రోగాల గురించి తెలియజేసారు,గర్భిణీలు తీసుకునే ఆహారం పాలు,గుడ్లు మల్టి విటమిన్ ఫుడ్ పై అవగాహన కల్పించారు బాలింతలు గాని గర్భిణీలు గాని తగు జాగ్రత్తలతో అంగన్వాడి సెంటర్ల నుండి వచ్చినటువంటి గుడ్లు గాని పాలు గాని వేస్ట్ చేయకుండా వాటిని సక్రమంగా వాడుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో సి డి పి ఓ హైమావతి,వడ్డెకొతపెల్లి సబ్ సెంటర్ డాక్టర్ రాజ్ కుమార్,ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళి,పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్,ఏఎన్ఎం,గ్రామంలోని ప్రజలు,ప్రీస్కూల్



పిల్లలు గర్భవతులు బాలింతలు మరియు అంగన్వాడీ టీచర్లు సుకన్యఅరుణ,మంజుల, రేణుక,సునీత,అండాలు,సరళ, నీలవేణి,ఝాన్సీ,స్వరూప,ఆశా కార్యకర్తలు ఐకెపి సభ్యులు అంగన్వాడి అయలు తదితరులు పాల్గొన్నారు.

# టి ఎ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ సంఘ సమావేశంలో చాంబర్ కమిటీ చైర్మన్ పివి ప్రభాకర్ రావు

**-రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు**

**-ప్రధాన కార్యదర్శి నూటంకి ప్రభాకర్**

మెదక్ ప్రజా గొంతుక న్యూస్:

టీ వై జె ఎఫ్ రాష్ట్ర కమిటీ సంఘ సమావేశంలో తేదీ18/ 3 /2024 నాడు ఛాంబర్ కమిటీ చైర్మన్ పివి ప్రభాకర్ రావు మరియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు డాక్టర్ దుర్గ ప్రసాద్ రావు గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సమావేశంలో నిర్ణయించబడిన రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ గారిని పదవి నుండి తొలగించడం జరిగిందిచాలామంది కంప్లైంట్స్ ద్వారా రాష్ట్ర కమిటీ చైర్మన్ నియామకం రద్దయినది ఇందుమూలముగా టి వై జె ఎఫ్ జర్నలిస్టు మిత్రులందరికీ మరియు యూనియన్ ముఖ్య సభ్యులకు అలానే రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ మండల కమిటీ పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు తెలియజేయునది ఏమనగా ఎక్కడి వారు అక్కడనే కొనసాగుకుంటూ మన సంఘం యొక్క అభివృద్ధికి తోడ్పడతారని భావిస్తూ అలాగే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూడా కొత్త గుర్తింపు కార్డులను అతి త్వరలో అందరికీ రాష్ట్ర కమిటీ అందజేయగలదు టి వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు



# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

## -తనిఖీల్లో పాల్గొన్న రెవెన్యూ అధికారి రమాదేవి

ప్రజా గొంతుక న్యూస్/బోనకల్ ప్రతినిధి మంద అశోక్

మండల పరిధిలోని కలకోట ఇసుక రేవు నుంచి ప్రతిరోజూ ట్రాక్టర్ల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా ఒక్కో ట్రాక్టర్ ఒక కూపన్ పై పలు మార్లు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.రాయన్నపేట గ్రామానికీ చెందిన వ్యక్తి ఇసుకను అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం గిర్దవర్ రమాదేవి తమ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా కూపన్లు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగింది.

తాహసిల్దార్ వివరణ:

అనుమతుల లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన విషయంపై తహశీల్దర్ అనిశెట్టి పున్నం చందర్ని వివరణ కోరగా స్వాధీనం చేసుకున్న మూడు ట్రాక్టర్లో రెండిటికీ పదివేలు,ఒకదానికి ఐదు వేల రూపాయలను జరిమాన విధించినట్లు ఆయన పేర్కొన్నారు.అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,వాహనాలకు ఇన్సూరెన్స్,డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై పోలీసు అధికారులతో సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# 10వ తరగతి పరీక్షా నిర్వహణ తీరును పరిశీ లించిన ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మార్చి19: ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీ లించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎట్టి పరిస్థి తులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు.

భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 21 పరీక్షా కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన మొత్తం 3088 మంది విద్యార్థులకు గాను 3081 మంది విద్యార్థులు హాజరైనరని, 7 మంది విద్యార్థులు గైరజారయరని కలెక్టర్ తెలిపారు. 21 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 21 మంది శాఖాధికారులు, 2 ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సిట్టింగ్ స్క్వాడ్, 200 మంది ఇన్విజిలే టర్లను నియమించామన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, చీఫ్ సూపరింటెండెంట్ తిరుపతి, డి.ఓ.రవీందర్, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రజలు రజాకర్ సినిమా చూడాలి:: కొండ్లె శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మార్చి 19బీ రచయితల సంఘం నాయకుడు కొండ్లే శ్రీనివాస్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ వీలైనంతవరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు

రజాకర్ సినిమా చూడనంటే నిజాముల అరాచకాలను సమర్థించినట్టేనని, మన చరిత్ర ను మనం తెలుసుకోకపోతేఈ ధరిత్రికి ద్రోహం చేసినట్టేనని,అలనాటి తెలంగాణ బానిస బతుకులను ఈ చలన చిత్రం లో చూడకుంటే మనిషి అనే వాడికి అర్థం లేనట్టే నన్నారు.మానని గాయాల గాథలనుమనుసు పెట్టి చూడక,ఈ సినిమా ను వ్యతిరేకించేటోడు

నిజంగా రజాకార్ల వారసుడ న్నట్టేనని మన ఆడపడుచుల మాన ప్రాణాలను దోచిన అసురశక్తులపై కసితో రగుల కుంటే నిజంగా మనం బతికు న్నా చచ్చినట్టే ననీ రాజకీయా లకు సంబంధం లేకుండామానవీయ కోణంలో ఈ సినిమా చూసి సోదరభావంతో ముందుకు కదలాలన్నారు.

# దుమ్ముగూడెం సబ్ స్టేషన్ కు మరో ఆపరేటర్ ను నియమించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ కు గత రెండు నెలల కాలం నుంచి ఒక్కరే ఆపరేటర్ విధులు నిర్వహిస్తున్నారని, మరొక ఆపరేటర్ని నియమించాలని మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తవరపు జానకిరామ్ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ఆపరేటర్ 8 గంటల పాటు విధులు నిర్వహించాల్సి ఉండగా సబ్ స్టేషన్ కు ఒక్కరే ఆపరేటర్ ఉండడంతో ప్రస్తుత ఆపరేటర్ 24 గంటలు విధులు నిర్వహించాల్సి వస్తుంది. దీంతో ఆపరేటర్ రెండు నెలల నుంచి ఇంటి మొహం చూడకుండా సబ్ స్టేషన్ లోనే విధులు నిర్వహించి పని ఒత్తిడికి గురవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ సబ్ స్టేషన్ పరిధిలో నలుగురు ఆపరేటర్లు ఉండేవారని కానీ ఇప్పుడు 24 గంటలకు ఒక్కరే ఆపరేటర్ ఉండడంతో ఇక్కడ ఆపరేటర్లు నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ విషయంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆపరేటర్ను త్వరితగతిన నియమించాలని కోరారు.

## గుక్కెడు నీటి కోసం అంజనాపురంపట్టించుకోని అధికారులు



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం అంజనాపురం గ్రామంలో హ్యాండ్ పంపు చుట్టూ చేరిన మురికి నీరు హ్యాండ్ పంపు పక్కనే తూములు ఉండడంతో అవి కూడా మట్టితో పూడుకుపోయి వాటర్ ఎటు పోవడానికి అవకాశం లేకుండా పోయింది. అసలే ఎండాకాలం గ్రామంలో చాలావరకు హ్యాండ్ పంపులు అంతరించిపోతున్నాయి. అటువంటి తరుణంలో పనిచేస్తున్న హ్యాండ్ పంపును కూడా పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని చాలాసార్లు కంప్లైంట్ చేశామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హ్యాండ్ పంపు చుట్టూ ఉన్న వ్యర్థాలను, మురుగునీటిని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మొక్కల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు...



### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

మొక్కల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, నర్సరీలో, పల్లె ప్రకృతి వనాలలో ఎండిపోయిన మొక్కలను వెంటనే రిప్లేస్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాలకుర్తి మండలంలోని రాణాపూర్ గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను సందర్శించారు వేసవి కాలం నేపథ్యంలో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, రాబోయే వానకాలం నాటికి హరితహారం క్రింద గ్రామాలలో నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం అవసరమైన మేర మొక్కలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు నర్సరీలో ఎండ తీవ్రత నుంచి మొక్కలను రక్షించేందుకు షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని, మొక్కల బ్యాగ్ లైన్ అలైన్మెంట్, ఖాళీ బ్యాగులలో విత్తనాలు, మొక్కల కటింగ్స్ పెట్టడం, నర్సరీ బోర్డ్, గేట్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని, మొక్కలకు సరిగ్గా వాటరింగ్ చేయాలని ఆదేశించారు అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జయ్యారం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో శశికళ, మండల పంచాయతీ అధికారి షబ్బీర్ అలీ, రామగుండం మండలం విద్యాశాఖ అధికారి, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ఎస్ఏ -2 ప్రశ్నాపత్రాల అందజేత




ప్రజా గొంతుక గద్వాల టౌన్...............

. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని గద్వాల పట్టణ మండల పరిధిలోని ఆయా పాఠశాలల కు ఎస్ ఏ-2 ప్రశ్నాపత్రాలను అందజేశారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల వారిగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ప్రశ్నాపత్రాల బాండిల్స్ ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు అందజేశారు. పట్టణ, మండల పరిధిలోని 09 యుపిఎస్, 18 ఉన్నత పాఠశాలల తోపాటు 35 గుర్తింపు పొందిన ప్రైవేటు యజమాన్యాల ద్వారా నడుస్తున్న యుపిఎస్, ఉన్నత పాఠశాలలకు మొత్తం62 పాఠశాలలకు మండల విద్యాధికారి జి. సురేష్ ఆదేశాల మేరకు మండల వనరుల కేంద్రం ద్వారా ఈ ప్రశ్న పత్రాల బాండిల్స్ నుఅందజేసినట్టు గద్వాల మండల వనరుల కేంద్రం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎ.శ్రీనివాసులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఎ.శ్రీనివాసులు, ఎస్ ఏ సమీ, ఎం ఐ ఎస్ వినోద్ కుమార్, సి సి ఓ అల్తాఫ్ లతోపాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## భోజనం పంపిణీ చేసిన ఎన్ ఎస్ ఆర్ ఫౌండేషన్



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన నడ్డి అంజయ్య మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న నాగార్జునసాగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి అంత్యక్రియలు అనంతరం అక్కడికి విచ్చేసిన బంధువులకు గ్రామస్తులకు ఎన్ ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా భోజన పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఆర్ ఫౌండేషన్ వారు గ్రామస్తులు బంధువులు తదితరులు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్:

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం రోజున శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ కార్యక్రమం అంగరంగ వైభవంగానిర్వహించినారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి రథోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం దేవాలయ అధ్యక్షులు సుర్కంటి మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి,పాశం సంజయ్ బాబు , కౌన్సిలర్స్, నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలను చేర్చండి:: ములుగు సీడీపీఓ స్వాతి




ములుగు ఆర్టీసి బస్టాండ్ లో పోషణ పక్ష కార్యక్రమం.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి19 : ప్రతి రోజు ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడం వలన ఐరన్ పుష్కలంగా లభిస్తుందని, దీంతో రక్తహీనతకు చెక్ పెట్ట వచ్చని ములుగు సీడిపిఓ స్వాతి అన్నారు,మంగళవారం ములుగు బస్టాండ్ లో ములుగు సీడిపిఓ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధా న్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వ హించారు,

ఈ సందర్భంగా సీడీపీఓ స్వాతి మాట్లాడుతూ మారుతున్న కాలంలో చాలా మంది అనారో గ్యాల పాలవుతున్నారని,ప్రతి ఒక్కరు రోజు వారి ఆహారంలో చిరుధాన్యాలను తీసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అరుణ, సరస్వతి, సిసిఐ రాణి, తదితరులు పాల్గొన్నారు.

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ డిజిటల్ పత్రిక



## పవిత్ర రంజాన్ మాసం నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలి...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ప్రజా గొంతుక పెద్దపల్లి :

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు

రంజాన్ మాసం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశాలను జారీ చేశారు జిల్లాలోని మసీదుల వద్ద పారిశుధ్యం పాటించాలని, మసీదుకు వచ్చే రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, ఇఫ్తార్ నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని , రంజాన్ పర్వదినం నాడు ఈద్గా, మసీదుల వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని, వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని కలెక్టర్ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ శాఖలను ఆదేశించారు రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఉండే విధంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని, రంజాన్ పర్వదినం నాడు మసీదుల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రిపూట సైతం వాణిజ్య సముదాయాలు తెరిచేందుకు అనుమతించాలని కలెక్టర్ పేర్కొన్నారు రంజాన్ నెల సందర్భంగా త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ లేని ప్రాంతాలలో అదనపు నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరాలో ఎక్కడా లీకేజీలు, కలుషితం కాకుండా చూసుకోవా లని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, రంజాన్ పండుగ నాడు అదనపు పాలు అందుబాటులో ఉండాలని , గ్యాస్ రిఫిల్లింగ్ కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## నకిలీ మహిళా పోలీస్ అరెసు

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నల్లగొండ

నల్గొండ జిల్లా నార్కట్ పల్లికి చెందిన యువతి మాళవిక నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేసి, 2018లో అర్.పి.ఎఫ్ ఎస్ఐ పరీక్ష రాసి దాదాపు అన్ని అర్హతలు సాధించింది. కానీ మెడికల్ చెకప్‌లో దృష్టి లోపం కారణంగా తిరస్కరణకు గురైంది.

అయితే అప్పటికే తల్లిదండ్రులతో పాటు బంధువులకు తాను ఎస్ఐ అవుతున్నట్లు చెప్పుకుంది.తన పరువు పోతుందని భావించిన మాళవిక ఎస్ఐ యూనిఫాం కుట్టించుకోవడంతో పాటు నకిలీ ఐడి కార్డ్ చేయించుకుంది.విషయం తెలుసుకున్న అర్.పి.ఎఫ్ పోలీసులు మాళవికను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## నలభై రోజుల ఉపవాస ప్రార్థన ముగింపు సభలు



ప్రజా గొంతుకు ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో కరుణా హస్తములు ప్రార్థన మందిరము లొ పాస్టర్ జాన్ దినకరన్ మరియు సంఘ సభ్యులు నలభై రోజులు ఉపవాసం ఉండి ఎంతో భక్తిశ్రద్ధలతో దేవుని ఆరాధించారు.చివరి మూడు రోజులు మారేపల్లి గ్రామంలో సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరుణా హస్తములు ప్రార్థన మందిరం పాస్టర్ జాన్ దినకరన్ మరియు పది మంది పాస్టర్లు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలు...

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఎన్టిపిసి లోని సెయింట్ క్లైర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,10వ తరగతి పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్నా యని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు జిల్లాలో 45 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన పదవ తరగతి హిందీ పరీక్షలో 7,712 మంది విద్యార్థులకు గాను 7,705 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు.

10వ తరగతి పరీక్షల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, మంగళవారం నాడు 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 పరీక్ష కేంద్రాలను, జిల్లా స్థాయి పరిశీలకులు 6 పరీక్ష కేంద్రాలను, డి.ఈ.ఓ. 7 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు

ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## స్టడీ మెటీరియల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం...

**- అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు 1500 రూపాయల చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు

పెద్దపల్లి జిల్లాలోని బీసీ అభ్యర్థులకు టీచర్స్ (ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్) రిక్రూట్మెంట్ 2024 (పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న 10 వేల మంది బీసీ (ఏ ,బి ,డి )అభ్యర్థులకు 1500 రూపాయల చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ ఖర్చును అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బీసీ అభ్యర్థులు ఆన్ లైన్ లో %షష్.ంఎఎర్బఒఎఆఅతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ%వెబ్ సైట్ ద్వారా నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు స్కూల్ అసిస్టెంట్ కు సంబంధించి గ్రాడ్యుయేషన్, బీఎడ్, టెట్, ఎస్జీటీలకు సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు, మరిన్నీ వివరాలకు 040-24071178,040-27077929 ఫోన్ నంబర్ లలో సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.



## మాజీ సీల్పినేత కుందూరు జానా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా ఐక్య వేదికకాంగ్రెస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానా రెడ్డిని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసిన రావిరాల శ్రీలత నేత.జాతీయ చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు మరియు కాంగ్రెస్ నాయకురాలు.

## జాతీయ రహదారి నిర్మాణానికి భూ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

వరంగల్ -మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టుటకు భూ సర్వే నిర్వహించి శనివారం లోగా సంబంధిత నివేదికలుసమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై

సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వరంగల్-మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో అవసరమైన భూ సేకరణ చేపట్టుటకు సర్వే చేసి ప్రతిపాదనలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు రోడ్లు, భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, ఉద్యానవన శాఖ అధికారులు జాతీయ రహదారి నిర్మించడం వల్ల ఆయా శాఖల పరిధిలో కలిగే నష్టాలకు, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, అదే విధంగా సేకరించాల్సిన భూమి , రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక రూపొందించాలని అన్నారు

జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణకు సంబంధించి భూ సర్వేను అధికారులు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు తప్పనిసరిగా నష్టపరిహారం అందుతుందని, ప్రభుత్వం ప్రకటించే పరిహారం పట్ల రైతులకు సంతృప్తి కలగని నేపథ్యంలో వారు అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తూ భూ సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి,





ఆర్.డబ్ల్యు.ఎస్.,ఆర్.అండ్ బి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వీర తెలంగాణ సాయుధ పోరాట

## యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం గారి ఆశయాలను సాధిద్దాం



తిరుమలాయపాలెం మార్చి 19 న్యూస్ )

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ పేర్కొన్నారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రెండో వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం గారి రెండో వర్ధంతి నిర్వహించడం జరిగింది ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు అనంతరం కొమ్ము శ్రీను మాట్లాడుతూ బంధుకు పట్టించి నిజాం రజాకార సేనలను తరిమికొట్టిన తెలంగాణ సాయుధ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు ఉద్యమంలో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది యువకిశోరాలు నేలకొరిగి నెత్తుటితో తడిసిన ఈ వీర తెలంగాణలో తన జీవితం మొత్తం ఎర్రజెండాకు ధారపోశారని ఆమె బాటలో పయనించాలని ఆయన పిలుపునిచ్చారు యొక్క కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి నె ర్సుల వెంకటేష్ కొమ్ము పెరమయ్య స్వామి వెంకన్న రాములు ముత్తయ్య కొమ్ము నాగేశ్వరరావు కే శంకర్ నేలమర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు




# కార్పొరేట్ల-మతపరమైన సంబంధాలు ఉన్నా.. వివరాలు వెల్లడించాల్సిందే : సుప్రీం

న్యూఢిల్లీ : కార్పోరేట్ల %--% మతపరమైన సంబంధాలు ఉన్నప్పటికీ.. బాండ్లపై ఉండే యూనిక్ నెంబర్లతో సహా అన్ని వివరాలను అందించాలని సుప్రీంకోర్టు సోమవారం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)ని ఆదేశించింది. ఆల్ఫా న్యూమరిక్ నెంబర్లు, ఎలక్టోరల్ బాండ్ల సీరియల్ నెంబర్లను బహిర్గతం చేయడాన్ని వ్యతిరేకిస్తూ మూడు ప్రధాన పరిశ్రమల ఛాంబర్లు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ), అసోచామ్, భారత వాణిజ్య సమాఖ్య (సిఐఐ)లు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసింది. పునరావలోకన చర్యలు భారతీయ మరియు ప్రపంచ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీయడానికి దారితీస్తాయని ఫిక్కీ, అసోచామ్, సిఐఐల పిటిషన్‌లో పేర్కొన్నాయి. బాండ్ల నెంబర్ల బహిర్గతాన్ని వాయిదా వేయాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని కోరారు. ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌లో దాతల పేర్లు చెప్పమని హామీ ఇచ్చినపుడు ఆ సమాచారాన్ని ఇప్పుడు ఎలా వెల్లడిస్తారని ప్రశ్నించారు. అయితే ఆ దరఖాస్తులేవీ జాబితా చేయలేదని కోర్టు పేర్కొంది. ఏప్రిల్ 12, 2019 నుండి అమలులోకి వచ్చినప్పటి వివరాల సేకరణకు ఆదేశించామని చీఫ్ జస్టిస్ పేర్కొన్నారు. అప్పట్లో ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేశారని, అందుకే మధ్యంతర ఉత్తర్వులకు ముందు విక్రయించిన బాండ్లను బహిర్గతం చేయమని తాము ఆదేశించలేదని కోర్టు పేర్కొంది. రాజ్యాంగ ధర్మాసనం జాగరూకతోనే ఆదేశించిందని పేర్కొంది. తీర్పు వెలువడిన తర్వాత పారిశ్రామికవేత్తలు కోర్టును ఆశ్రయిస్తున్నారని, ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని వెల్లడించింది. ”మేము మీకు మినహాయింపు ఇవ్వలేము” అని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ విచారణ సందర్భంగా మౌఖికంగా వ్యాఖ్యానించారు. ”ఒక నిర్దిష్ట పరిస్థితిలో ఒక వ్యక్తికి ఆమోదయోగ్యమైనది అదే పరిస్థితిలో ఉన్న మరో వ్యక్తికి కూడా ఆమోదయోగ్యమైనదిగా ఉండాలి” అనే వ్యాఖ్యను జోడించారు. ఎన్నికల బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నెంబర్లను ఎస్‌బిఐ ఎన్నికల కమిషన్‌కు అందించకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కార్పోరేట్ల %--% మతపరమైన సంబంధాలు ఉన్నప్పటికీ.. బాండ్లపై ఉండే యూనిక్ నెంబర్లతో సహా అన్ని వివరాలను అందించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరీ స్వాగతించారు.

# టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త..

హైదరాబాద్: టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త.. ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏను ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. జీవో నెంబర్ 53 ప్రకారం హెచ్‌ఆర్‌ఏ సవరణ చేయాలని 2020లో ఆర్టీసీ యాజమాన్యాన్ని ప్రభుత్వం ఆదేశించింది. అప్పుడు ఆర్టీసీ ఉద్యోగుల పే-రివిజన్ చేయకపోవడంతో హెచ్‌ఆర్‌ఏ సవరణను ఆర్టీసీ తాత్కాలికంగా నిలిపివేసింది. ఇటీవల 2017 పే-స్కేల్‌ని రివిజన్ చేసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్‌ను ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే జీవో నంబర్ 53 ప్రకారం%ొా% ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏపై యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.



# తమిళనాడులో పీఎంకేతో బీజేపీ పొత్తు

లోక్‌సభ ఎన్నికల కోసం తమిళనాడులో పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే) పార్టీతో బీజేపీ పొత్తు ఖరారైంది. దేశ ప్రయోజనాల కోసం, ప్రధాని మోదీ పాలన కొనసాగింపు కోసం ఎన్డీయే శక్తులతో చేతులు కలపాలని నిర్ణయించుకున్నట్లు పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రాందాస్ మంగళవారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. సీట్ల సర్దుబాటు ఒప్పందంలో భాగంగా బీజేపీ తమిళనాడులోని 10 లోక్‌సభ స్థానాలను పీఎంకేకి కేటాయించింది.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై అసంతృప్తితో ఉన్న తమిళనాడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, తమిళనాడులో తమ కూటమి భారీ విజయం సాధించి ప్రధాని మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తుందని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్డీయేతో కలిసి పోటీ చేయాలన్న పీఎంకే నిర్ణయం దేశవ్యాప్తంగా



400కు పైగా ఎంపీ స్థానాల్లో పోటీ చేసే కూటమి అభ్యర్థుల విజయానికి దారితీస్తుందని బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు కె.అన్నామలై ధీమా వ్యక్తం చేశారు




## అద్భుతమైన ఆఫర్లు ప్రకటించిన క్రోమా..

# రూ.45వేల వరకు ప్రయోజనాలు..

హైదరాబాద్: క్రోమా తమ వేసవి ప్రచారాన్ని మే 2024 వరకు ప్రకటించింది. వేసవి ప్రారంభంతో, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను ఎదుర్కోవడానికి, కస్టమర్‌లు తమ ఇళ్లను సిద్ధం చేసుకునేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ ఎదురులేని డీల్స్ అండ్ చెల్లింపు సౌలభ్యంతో తాజా గాడ్జెట్‌లతో సమ్మర్ సేల్ సరైన అవకాశాన్ని అందిస్తుంది. వినియోగదారులు 1.5 టన్ స్ప్లిట్ ఏసీ లను కేవలం రూ.1,500 నుండి స్టోర్‌లు అండ్ క్రోమా.కమ్ లో కనుగొనగలరు. కస్టమర్లు ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకుని వచ్చి కొత్త ఏసీని ఇంటికి తీసుకెళ్లవచ్చు. 250కు పైగా ఎయిర్ కండిషనర్లు, 300కు పైగా రిఫ్రిజిరేటర్‌లు, రూమ్ కూలర్‌లు, ఫ్యాన్‌లతో ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ అండ్ అప్‌గ్రేడ్ ఎంపికలు, క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు, 24 నెలల వరకు ఫ్లెక్సిబుల్ ఈఎంఐ ప్లాన్‌లతో రూ.45000 వరకు ప్రయోజనాలు పొందండి.

ప్రీమియం శీతలీకరణపై ఆసక్తి ఉన్నవారికి, ఎల్జీ ఐఎన్వీ / ఏసీ 1.5 టన్ 5-స్టార్ ఏసీ, వాస్తవానికి రూ.91,990 ధర కలిగి ఉంది. ఇప్పుడు కేవలం రూ. 53,490కి లభిస్తుంది. రూ.45,000 వరకు ఆదా అవుతుంది. అదనంగా, బజాజ్ పీఎంహెచ్ 18 డీఎల్ఎక్స్ రూమ్ కూలర్ ఇప్పుడు రూ. 4,500 నుండి అందించబడుతుంది. ఇది అధిక-నాణ్యత కూలింగ్‌ను మరింత అందుబాటులోకి, సౌకర్యవంతంగా, సరసమైనదిగా చేస్తుంది. క్రోమా సమ్మర్ సేల్ ప్రీమియం ఎయిర్ కండిషనర్ల (ఏసీ లు) ఎంపికతో మీ ఇంటి సౌకర్యాన్ని మెరుగు పరచడంపై దృష్టి పెడుతుంది. చల్లగా, సౌకర్యవంతంగా ఉండటానికి ఒక పరిష్కారాన్ని అందిస్తోంది. ఈ వేసవిలో సూపర్ సేవింగ్స్‌తో మీ గాడ్జెట్‌లను అప్‌గ్రేడ్ చేయడానికి మీ సమీప క్రోమా స్టోర్ అండ్ క్రోమా.కమ్ ని సందర్శించండి.

# సీఏఏ: అమెరికాకు ఏం పని!




మన ఆంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకుంటోంది. గతంలో కూడా ఇలా జోక్యం చేసుకు న్నప్పుడు మన విదేశాంగ శాఖ ఘాటైన సమాధానం ఇచ్చింది. అయినప్పటికీ అమెరికా తన బుద్ధి మార్చు కోలేదు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి విషయంలో భారత్ స్పష్టమైన వైఖరి తీసుకోవాలంటూ అమెరికా సుద్దులు చెప్పింది. దానిపై మన దేశం భారత విదేశాంగ విధానం స్వతంత్రమైనదని ఘాటైన సమాధానమిచ్చింది. %ఇప్పుడు మళ్ళీ మన దేశంలో పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూమిల్లర్ చేసి న ప్రకటనపై మన విదేశాంగ శాఖ అదే స్థాయిలో సమాధానమిచ్చింది.సిఏఏ చట్టంపై భారత ప్రభుత్వ నోటిఫి కేషన్‌ను నిశితంగా పరిశీలిస్తున్నామని మిల్లర్ అన్నారు ఇందులో పరిశీలించడానికి ఏముంది? ఈ నోటిఫికేషన్ ఎంతో పారదర్శకంగా ఉన్నప్పుడు అమెరికా పనికట్టుకుని ఈ ప్రకటన చేయడంలో ఆంతర్యం ఏమిటని మన విదేశాంగ ప్రతినిధి ప్రశ్నించారు. పైగా, ఈ నోటిఫికేషన్ పట్ల తాము ఆందోళన చెందుతున్నామంటూ మిల్లర్ చేసిన వ్యాఖ్యపై మన విదేశాంగ శాఖ ఆక్షేపణ తెలిపింది. అమెరికాని ఆందోళనకు గురి చేసేటంతటి విషయాలేవీ ఈ నోటిఫికేషన్‌లో లేవని మన విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌ల నుంచి వచ్చి న ముస్లిమేతరులకు పౌరసత్వాన్ని కల్పిస్తామన్న భారత ప్రభుత్వ నోటిఫికేషన్‌లో అమెరికా ఆందోళన చెందాల్సి న అంశాలేవీ లేవు. ఈ మూడు దేశాల నుంచి భారత్‌కి వచ్చి పౌరసత్వం లేకుండా ఏళ్ళ తరబడి జీవిస్తున్న వారి కి పౌరసత్వం కల్పించడం తన విధిగా భావించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. పైగా ఇది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. పార్లమెంటు నాల్గేళ్ళక్రితం ఆమోదించి చట్టరూపం ధరించిన బిల్లును ఇంతకాలా నికి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

ఈ చట్టాన్ని అమలు జేయడం వల్ల ఉత్పన్నమయ్యే పరిణా మాలను ఎదుర్కోవల్సింది భారత్, ఇందుకోసం అమెరికా సాయంకోరలేదు. పైగా, సర్వసత్తాక ప్రతిపత్తి కలిగిన దేశంగా భారత్‌కి ఆ హక్కుఉంది.అమెరికాలో వలస వాద చట్టాల అమలుపై గతంలో వ్యక్తం అయిన అసంతృప్తి,ఆగ్రహాల గురించి భారత్ ఎటువంటి వ్యాఖ్య చేయలేదు. అమెరికా అధ్యక్షునిగా రెండో సారి విజయం సాధించేందుకు డొనాల్డ్ ట్రంప్ ఇమ్మిగ్రేషన్ చట్టాల్లో మార్పులు తీసుకుని రానున్నట్టు ప్రకటించారు.దానిపై అక్కడ ఆందోళన వ్యక్తం అయింది.డిఫర్డ్ యాక్షన్ ఫర్ చైల్డ్ ఎరైవల్స్ (డిఇసిఏ) విషయంలో ఇప్పటికీ విమర్శ లు వెల్లువెత్తుతున్నాయి. దేశాధ్యక్ష పదవికి ట్రంప్ మళ్ళీ రిపబ్లికన్ అభ్యర్థిగా తలపడుతున్నారు.ఇది పూర్తిగా ఆ దేశపు ఆంతరంగిక సమస్యగా భారత్ భావిస్తోంది. అందుకే స్పందించలేదు.మెరిట్ ఆధారిత ఇమ్మిగ్రేషన్ విధానం వివాదాస్పదమైంది. దీనిపై పలువురు ఆందోళ నలు వ్యక్తం చేస్తున్నారు.అలాగే,అమెరికా తీసుకునే నిర్ణయాల్లో కొన్ని ఇతర దేశాల నుంచి వచ్చిన వారికి ఇబ్బందికరంగా ఉన్నాయి. వాటిపై కూడా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇవన్నీ పక్కన పెట్టి మన దేశంలో పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉంది.

పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) పై మన దేశంలో నాల్గేళ్ళ క్రితమే ఆందోళనలు జరిగాయి. మళ్ళీ ఆందోళనలకు ప్రతిపక్షాలు సమాయత్తమవుతున్నాయి. ఇలా ఆందోళనకు ఉపక్రమిస్తున్న వర్గాలు, వ్యక్తులను పురికొల్పడం కోసమే అమెరికా విదేశాంగ ప్రతినిధి ఈ ప్రకటన చేసినట్టు ఉంది.పౌరసత్వ సవరణ చట్టం ఏ దేశపు జాతీయత లేని వ్యక్తుల సమస్యల ను పరిష్కరిస్తుందని మన విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు.మానవహక్కుల విషయంలో భారత్ ఎంతో కాలంగా అనుసరిస్తున్న విధానాలకు అనుగుణం గానే దీనిని రూపొందించినట్టు స్పష్టం చేశారు. భారత్ లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ అమెరికా ఐక్యరాజ్య సమితి వేదికలపై కూడా గగ్గోలు పెడుతోంది. మానవహక్కులకు భారత్‌లో లభిస్తున్న గౌరవం, సమున్నత స్థానం మరే దేశంలోనూ లేదు.

ఆ మాటకొస్తే అమెరికా మిత్ర దేశాలైన ఇజ్రాయెల్, ఆస్ట్రేలి యా, బ్రిటన్ తదితర దేశాల్లో మానవహక్కుల పరిస్థితి ఏమంత మెరుగుగా ఉందో ఇటీవల తరచూ వెలువడు తున్న వార్తలే ప్రత్యక్ష నిదర్శనం. ఇజ్రాయెల్ అంతర్జాతీ య చట్టాలను ఉల్లంఘించి పాలస్తీనా స్థావరాలపై జరుపుతున్న దాడులు మానవతకే మచ్చగా ఉన్నాయని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు వ్యాఖ్యానిం చాయి. అమెరికా తనకో న్యాయం, ఇతరులకో న్యాయం అన్నరీతిలో వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ప్రశాంతత గురించి అమెరికా దృష్టికి రాలేదు కాబోలు, అందుకే దాని గురించి ఇంతవరకూ వ్యాఖ్యానించలేదు. సీఏఏ వల్ల ఉత్పన్నమయ్యే మంచిచెడులను భారత్ ఎదుర్కొం టుంది. ఈ విషయంలో అమెరికా జోక్యం చేసుకోవల్సిన అవసరం లేదు. మన విదేశాంగ ప్రతినిధి ఇచ్చిన సమాధానం అంతరార్థం అదే.